నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
సోమవారం అక్టోబర్ 28, 2024

39 మంది బెటాలియన్ కానిస్టేబుళ్ల సస్పెండ్

సస్పెండ్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలి

నిరసన వ్యక్తం చేసిన పోలీసులు

నవతెలంగాణ-వరంగల్

39మంది బెటాలియన్ కానిస్టేబుల్స్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. బెటాలియన్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. తమ సమస్యల మీద ఆందోళన చేసిన 8బెటాలియన్‌లోని 39మంది బెటాలియన్ కానిస్టేబుళ్లను అందులో ఫోర్త్ బెటాలియన్ నుండి ఆరుగురిని సస్పెండ్ చేశారని, వెంటనే సస్పెండ్ అయిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమాజ సేవ చేయడానికి వస్తే బెటాలియాన్ కానిస్టేబుళ్ల బ్రతుకులు దుర్భరమైన స్థితిలో గడుపుతున్నామని, 26రోజుల పాటు కుటుంబాలకు దూరంగా ఉంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పిల్లలు తమను గుర్తుపట్టడం లేదని తమ పిల్లలకు జ్వరం వచ్చిన ఏదైనా అనారోగ్య పరిస్థితి ఏర్పడిన కనీసం మందులు కొనియలేని పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవతా దక్పథంతో తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-పర్వతగిరి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రాకముందు విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కి అధికారంలో కూర్చున్నాక విద్యా రంగ సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని, లేకుంటే రానున్న రోజుల్లో మంత్రుల క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జిల్లా మహేష్, నాయకులు సాయికిరణ్, అరవింద్, శ్యామ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ నగరంలోని 25వ డివిజన్ పరిధిలోని ఐలే హదిస్ అధ్యక్షుడు కహార్ ఆధ్వర్యంలో కొండా వెల్ఫేర్ సొసైటీ సారధ్యంలో ఆదివారం దరూల్ నూరే మదీనా పాఠశాలలో అరబ్బీ చదువుతున్న విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇంతేజార్‌గంజ్ సీఐ షుగర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అయుబ్, కార్పొరేటర్ పూర్ణిమ హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఇంతేజార్‌గంజ్ సిఐ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో అబ్దుల్ అకీమ్, ఫయాజ్ ఖాన్, రహిర్ ఖాన్, ఫెరోస్, మహమ్మద్ ఆజం, ఇస్మాయిల్, మొహమ్మద్, మాసుకు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో ఆదివారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ మాట్లాడుతూ పైడిపల్లి గ్రామానికి చెందిన పట్ల బాబు ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి అండగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆదేశాల మేరకు 50కేజీల బియ్యం ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వపరంగా తగినసాయం అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను యుగంధర్, జన్ను అనిల్, జన్ను బిక్షపతి, ఎర్రల ప్రసాద్, జన్ను శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాగరాజు ఇంతియాజ్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్ సీనియర్ నాయకులు చిలువేరు శ్రీనివాస్, అడుప మహేష్ పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి పలువురి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. మండలంలోని గొల్లపల్లిలో మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో మతిచెందగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ మార్కెట్ చైర్మన్ సోమయ్య, మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ నబీ , రమేష్ యాదవ్, లింగాల వెంకన్న, ఆలకుంట సురేందర్, మాదాసు రవి, కత్తుల సదానందం, చార్ల సుధీర్‌రెడ్డి, వీరస్వామి శ్రీనాథ్, సురేష్ సారంగంను పరామర్శించారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా యాకూబ్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్, జాయింట్ సెక్రెటరీగా రోల్లకల్లు పంచాయతీ కార్యదర్శిగా భూక్య సుమన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బూరుగుమల్ల పంచాయతీ కార్యదర్శి ఎస్ కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హనుమకొండలోని టీఎన్జీవోస్ భవన్‌లో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా పర్వతగిరి మండలం నుంచి జిల్లా కమిటీలో ముగ్గురు సెక్రటరీలకు అవకాశం లభించడంతో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీఓ శ్రీనివాస్ వీరిని అభినందించారు.

క్యాబినెట్ నిర్ణయాల పట్ల ఉపాధ్యాయుల అసంతృప్తి

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాల పట్ల ఉపాధ్యాయ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు వాయిదాల డీఏను ప్రకటించాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నియమించిన మంత్రివర్గ ఉప సంఘం కాలయాపన చేయకుండా సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

మల్లయ్య ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-నర్సంపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెల్పూరి మల్లయ్య ఆశయాలను సాధిస్తామని సీపీఐ (ఎం) జిల్లా నాయకులు అన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామ సీపీఐ (ఎం) సీనియర్ సభ్యులు చల్పూరి మల్లయ్యకు సీపీఐ (ఎం) నాయకుల బృందం నివాళులర్పించింది. శనివారం రాత్రి నర్సంపేట-వరంగల్ ప్రధాన రహ దారులపై గిర్నిబావిలో రోడ్డుపై వెళుతుండగా ఓ వాహనం అతి వేగంగా వచ్చి ఢీకొన్నది.



మల్లయ్య తీవ్ర గాయాలయ్యాయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం సీపీఐ(ఎం) మల్లయ్య భౌతికాయాన్ని సందర్శించి ఎర్ర గుడ్డ కప్పి పూలదండతో నివాళులర్పించారు. మల్లయ్య మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, కొంగర నరసింహస్వామి, కోడం రమేష్, బుజ్జగిరి కనకమల్లు, నర్సింగోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ విద్య

నవతెలంగాణ వరంగల్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎప్సెట్, నీట్ ఐఐటీ పరీక్షల కోసం ఉచితంగా కోచింగ్ ఇచ్చి ఉన్నతమైన విద్యావంతులుగా తీర్చి దిద్దాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నామని అంటున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి శ్రీధర్ సుమన్ 'నవతెలంగాణ'తో ముఖాముఖి.



'నవతెలంగాణ'తో వరంగల్ డీఐఈఓ డాక్టర్ శ్రీధర్‌సుమన్ ముఖాముఖి

నవతెలంగాణ : జిల్లాలో ఎన్ని జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

డీఐఈఓ : జిల్లాలో 68జూనియర్ కళాశాలలో 11ప్రభుత్వ జూనియర్ కళాశాలు, 36 సోషల్ వెల్ఫేర్ కేజీబీవీ, బీసీ వెల్ఫేర్, మోడల్ స్కూల్స్ జూనియర్ కళాశాలలో ఉన్నాయి. 16ప్రైవేట్ కళాశాలలో ఐదు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో వరంగల్ జిల్లాలో ఉన్నాయి.

నవతెలంగాణ : జిల్లాలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు

డీఐఈఓ : జిల్లాలో మొదటి సంవత్సరంలో 5178మంది విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, 870మంది విద్యార్థులు ఒకేషనల్ కోర్సులలో అడ్మిషన్ అయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 4000 మంది విద్యార్థులు చదువుతున్నారు. అందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1100మంది విద్యను అభ్యసిస్తున్నారు.

నవతెలంగాణ : ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు వచ్చాయి.

డీఐఈఓ : ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. కానీ ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26 లకు ఒక్క విద్యార్థిపై 45నుంచి 55రూపాయలు ఇస్తారు. వాటితోనే ఆగస్టు 15జనవరి 26జెండా వందనం సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

నవతెలంగాణ : ఇటీవల విద్యార్థులు సాధించిన విజయాలు ఏమైనా ఉన్నాయా ?

డీఐఈఓ : నెక్కొండ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సైన్స్ ఫార్మర్ ఎగ్జిబిట్ తయారు చేశారు. ప్రశంస పత్రాలు అందుకున్నారు.

నవతెలంగాణ: లెక్చరర్ కొరత ఉందా

డీఐఈఓ : కాంటాక్ట్ లెక్చర్లను రెగ్యులర్ చేశారు. ప్రతి కళాశాలలో అనుభవం గల లెక్చ రర్స్ ఉన్నారు. జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నాం.

నవతెలంగాణ : ప్రైవేట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు, వాటిని నియంత్రించడానికి మీరు తీసుకుంటున్న చర్యలేంటీ ?

డీఐఈఓ : ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ఇంత ఫీజు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాస్తవంగా ఒక్కొక్క ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఒక్కొక్కరకంగా తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం. ప్రభుత్వం ఆదేశాలిస్తే ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలో అధిక మొత్తంలో తీసుకుంటున్న ఫీజులను నియంత్రించేందుకు చర్యలు చేపడతాం.

నవతెలంగాణ : జూనియర్ కళాశాలలో గ్రంథాలయాల ఏర్పాట్లపై వివరించండి.

డీఐఈఓ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11మంది లైబ్రేరియన్లు ఉన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకపోవడంతో లైబ్రేరియన్లే విద్యార్థులకు అవసరమైన కొన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచారు.

నవతెలంగాణ : జూనియర్ కళాశాలలో ఏమైనా ప్రత్యేకమైన ఫీజులు వసూలు చేస్తున్నారా ?

డీఐఈఓ : గతంలో ప్రభుత్వ కళాశాలల్లో స్పెషల్ ఫీజులు తీసుకునేది. దాని ద్వారా విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు కొనుగోలు చేయడంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల కోసం ఖర్చులకు, రికార్డులను కొనుగోలు కోసం వినియోగించేవారు. కానీ 2014 నుండి ప్రత్యేక ఫీజులు తీసుకోవడం లేదు.

నవతెలంగాణ : చివరిగా విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలేమిటీ ?

డీఐఈఓ : ప్రభుత్వ కళాశాలలో నాణ్యతమైన విద్య అందించి ఉత్తమ ఫలితాలు సాధించేటట్లు కృషి చేస్తున్నాం. ఈ విద్య సంవత్సరం నుంచి ఎఫ్ సెట్, నీట్, ఐఐటి వంటి కోచింగ్ ఇస్తున్నాం. ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్స్ పెంచడం కోసం ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. అడ్మిషన్లు పెంచే ప్రయత్నం చేస్తున్నాం.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉప్పలయ్య అధ్యక్షతన ఉర్సుగుట్ట వద్ద గల



సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులుగా చాగంటి వెంకటయ్య, ముక్కెర రామస్వామి మాట్లాడుతూ నవంబర్ 5,6తేదీల్లో జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల రిలేదీక్షలను జయప్రదం చేయాలని కోరారు. గత ప్రభుత్వం హయంలో తీసుకువచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, పుట్టపాక రాజేందర్, గుగులోతు గోపి, బిక్షపతి, పద్మ, వీరస్వామి, శ్రీను, రాజు, పూలమ్మ కమలమ్మ, రేణుక, రామ్మూర్తి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి 'పేదలకు వరం'

- పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి

- లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి

అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం వంటిది అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 32మంది లబ్ధిదారులకు 880000 రూపాయల విలువైన



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు. నియోజవర్గవ్యాప్తంగా ప్రజలు ప్రమాదాలకు గురైన, అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చేరిన తమకు సమాచారం ఇవ్వాలని విన్నవించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే తమకు ధైర్యం అని ఉపోద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కృష్ణామాచార్యులు, మచ్చ నీలయ్య, కుంట రమేష్, ఎండీ మహమ్మద్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ రహదారి పనులు పూర్తి చేయాలి

గ్రామస్తుల డిమాండ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రంగాపురం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో రంగాపురం వెళ్లడానికి తాము, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు. ఈ రహదారి నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి వదిలేశారని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమయ్యాని, గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే ధాన్యం లోడింగ్ కోసం లారీలు, ట్రాక్టర్లు వచ్చేంది ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీంతో ఒక్కో ట్రాక్టర్‌కు వెయ్యి రూపాయలు ఎక్కువ చెల్లించి ధాన్యాన్ని తరలిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రి సీతక్క దృష్టి సారించి వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వాసం రాము, వాసం కన్నయ్య, వంక నాగేశ్వరరావు, వంక రాము, అంబాల నరేందర్, గడ్డం కర్ణ, భూక్య జగన్, వంకా నరసింహారావు అజ్మీర సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో భక్తుల సందడి



నవతెలంగాణ-తాడ్వాయి

వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం భక్తులు వేలాదిగా దూర ప్రాంతాల నుండి భక్తులు తల్లుల దర్శనానికి పిల్లాపాపలతో తరలివచ్చారు. వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్, మహారాష్ట్ర నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు,కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.

ఆదివాసీ మ్యూజియంలో ఎంఎస్ డబ్ల్యు స్టూడెంట్స్ ఫీల్డ్ వర్క్



మేడారంలో ఆదివారం సెలవు దినం కావడంతో వనదేవతలను అధిక సంఖ్యలో దర్శించుకున్న సందర్శకులు, మేడారంలో ఉన్న ఆదివాసి మ్యూజియాన్ని సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ఎమ్మెస్ డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్) విద్యార్థులు ఫీల్డ్ వర్క్ కోసం సమ్మక్క- సారలమ్మ వన దేవతలను దర్శనం చేసుకొన్నాక, సమ్మక్క సారలమ్మ ఆదివాసీ మ్యూజియం న్ని సందర్శించారు. సమ్మక్క-సారలమ్మ మేడారంలో ఆసియా ఖండం లో అతి పెద్ద ట్రైబల్ జాతర అని తెలియచేసి, ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసీ జీవన విధానం, పూర్వంలో వాడిన వస్తువులు, సమ్మక్క జీవిత చరిత్ర, ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయల గురించి అసిస్టెంట్ మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి వారికి వివరించారు.

ఉపాధి హామీ డబ్బులను పంపిణీ చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పోస్ట్ ఆఫీస్ బ్యాంకు ఖాతాల్లో మగ్గుతున్న లక్షలాది రూపాయలను ఉపాధి కూలీలకు వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పసర గ్రామం సుందరయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన ఉపాధి కూలీల సమావేశంలో మల్లారెడ్డి మాటాడారు. మండలానికి చెందిన ఉపాధి



కూలీలు ఎంతోమంది ఎన్నో వ్యయప్రయాసలకుఉపాధి హామీ పథకం పనులు చేస్తే ఖాతాలో జమ అయిన డబ్బులను ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతూ తపాలా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి లక్షలాది రూపాయలు పోస్టల్ బ్యాంకు ఖాతాల్లో నిలువ ఉండడం వల్ల అధికారులకు చేకూరే లబ్ధి ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా కూలీల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

కాంగ్రెస్ నాయకులు దనసరి సూర్య

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

క్రీడల్లో పోటీతత్వం పెరిగినప్పుడే క్రీడాకారులకు ఉల్లాస ఉత్సాహం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మంత్రి సీతక్క తనయుడు సూర్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో హోప్ స్వచ్ఛంద సంస్థ నిర్వ హించిన జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ జరిగాయి. ఈ ఫైనల్స్‌లో మురళి



లెవన్, షారు లెవన్ జట్లు తలపడ్డాయి. షారు లెవన్ జట్టు15 ఓవర్లకు ఎనిమిది వికెట్ల నష్టానికి 89పరుగులు చెయగా మురళి లెవన్ జట్టు 13 ఓవర్ మూడు బాళ్లకు 90 పరుగులు చేసి ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఈ మేరకు ఫైనల్స్‌లో గెలుపొందిన మురళి లెవన్ జట్టుకు సూర్య కప్‌తో పాటు రూ.30వేలు మొదటి బహుమతి, రెండో బహుమతి షారు లెవన్ జట్టుకు రూ.15వేలు నగదు, కప్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడల్లో ఓటమి గెలుపు సహజమని గమనించాలన్నారు. క్రీడాకారులమధ్య స్నేహం పెంచుకోవాలన్నారు. చెడు మార్గాలను వీడి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, అర్చక పండితులు రాధాకష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అటవీ విపత్తు ప్రదేశాన్ని పరిశీలించిన మొగుళ్ల భద్రయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లాలోని సమ్మక్క- సారక్క తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత రెండు నెలల క్రితం సంభవించిన భారీ అటవీ విపత్తు జరిగి, వక్షాలు నేల కూలిన ప్రదేశాన్ని ఆదివారం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు



జి.సంజీవ, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లతో కలిసి సందర్శించారు. గత రెండు నెలల క్రితం, ఆగస్టు 31రాత్రి మేడారం-తాడ్వాయి రహదారికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవి ప్రాంతంలో భారీ వర్షాలతో, సుడిగాలుల ప్రభావంతో సుమారుగా 600ఎకరాల్లో రమారమి 70 వేల చెట్లు వేర్లతో సహా పెకలించుకుని నేలమట్టమయ్యాయి. భారీ వృక్షాలు నేలమట్టమవడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసాల వల్లనే ఇలాంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఇలాంటి సంఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీను, వినోద్, అనిల్ కుమార్, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు మేడుదుల వెంకన్న

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు మేడుదల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ మండల ఉద్యమకారుల సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు



మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల నివాస స్థలాన్ని కేటాయించడం, ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం, పెన్షన్ విధానాన్ని అమలు చేయడం, ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి, ఇందిరమ్మ ఇండ్లలో ఉద్యమకారులకు 10శాతాన్ని వెయిటేజ్ కేటాయించాలనీ, క్యాబినెట్లో చర్చించి అమలుపరచాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు సూరినేని శ్రీనివాసరావు, అక్కినపల్లి రమేష్, పెండం హేమాద్రి, దేవిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, బత్తుల రాణి, కొండి రమేష్, గట్టు ధర్మయ్య, బానోతు గోపీచంద్, మీడియా ఇన్చార్జి కొండా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట నిర్మించాకే ఇసుక తవ్వకాలు జరపాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

కొండాయి గ్రామానికి ఆనుకొని ప్రవహించే జంపన్నవాగుకు కరకట్ట నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే ఇసుక తవ్వకాలు చేపట్టాలని అంబేద్కర్ యువజన అధ్యక్షుడు పరికి ప్రసాద్, గ్రామస్తులు



డిమాండ్ చేశారు. కొండాయి గ్రామానికి సమీపాన ఇదే జంపన్నవాగులో మళ్లీ ఇసుక క్వారీ ఏర్పాటు చేయడానికి ఒక కాంట్రాక్టర్ జంపన్నవాగుపై రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఇది గమనించిన గ్రామస్తులు క్వారీ పనులను నిలిపివేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. గ్రామస్తుల కోసం వాగుపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామానికి హాని తలపెట్టే ఏ పనులను కూడా అనుమతులు ఇవ్వొద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భిక్షపతి, దబ్బగట్ల బాబు, రాజారం, కోటేష్, సాగర్, యాకూబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సం ఘటన మండలంలోని జీలుగుల గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథ నం మేరకు అదే గ్రామానికి చెందిన సుధాటి అంజలి(30) ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని చని పోయినట్లు తెలిపారు. ఆమెకు మూడు సంవత్సరాల కూతురు ఉంది. భర్త రాజగోపాల్ వ్యవసాయ పనుల ని మిత్తం వెళ్ళగా, కూతురు నానమ్మ దగ్గరికి వెళ్ళింది. సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబా కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


మృతురాలు అంజలి(ఫైల్ ఫొటో)

మహిళలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

- నిరుపేదలకు అండగా కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్
- రైతులకు సౌకర్యంగా పెద్దాపూర్ బస్సు సర్వీస్
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ - శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన 47 మందికి మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అధ్యక్షతన చేపట్టారు. ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే పాల్గొని రూ.47,05,452 విలువైన చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణలక్ష్మి పథకం నిలు స్తుందని అన్నారు. ప్రజాప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే



సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది నిరు పేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికా రంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు గుర్తుచేశారు. ప్రజాపా లన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిల



వడమే సీఎం లక్ష్యమని తెలిపారు. అనంతరం 27 మందికి మంజూరైన రూ.7.54 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పం పిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని, అవసరమైన బాధితులు స ద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అనంతరం శాయంపేట బస్టాండ్ సెంటర్ లో పరకాల డిపో మేనేజర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. అనంతరం బస్సులో కూర్చొని, టిక్కెట్టు కొనుగోలు చేసి కొద్దిదూరం ప్రయాణం చేశారు. పరకాల నుండి వరంగల్‌కు పెద్దాపూర్ మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు రైతులకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే అన్నారు. గత ఎని మిదేళ్ళ క్రితం పరకాల నుండి శాయంపేట, ఆత్మకూరు, అక్కంపేట, పెద్దాపూర్, మొగిలిచర్ల, ఎనుమాముల మా ర్కెట్ మీదుగా వరంగల్‌కు వెళ్ళే బస్సు రద్దు అయిందని, వివిధ పనుల నిమిత్తం శాయంపేట మండల ప్రజలు ఎను మాముల మార్కెట్, వరంగల్‌కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం మండల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ అధికారు లతో మాట్లాడి పెద్దాపూర్ బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు దుబాసి క ష?మూర్తి, చిందం రవి, సుధాకర్ రావు, భాస్కర్, రమేష్, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, రాజు పాల్గొన్నారు.

సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలిస్ కమిషనర్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

పోలిస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వ రంగల్ పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో పాటు, యువత, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఏజే పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో వరంగల్ సీపీ, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభిం చారు. పోలిస్ కమిషనరేట్ కార్యాలయం నుండి హనుమకొండ చౌరస్తా, ఎంజీఎం, మట్టేవాడ పోలీస్ పోలీస్ స్టేషన్ వరకు చేపట్టారు. తిరిగి ఇదే మార్గం నుండి బాల సముద్రం , నక్కలగుట్ట మీదగా పోలీస్



కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలిస్ కమిషనర్ పాల్గొని రైడర్స్‌ను ఉత్సహపర్చారు. అనంతరం సైకిల్ రైడ ర్లకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలిస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణిం చవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య స మస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమర వీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పా ల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, అనంతయ్య ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడ ల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళా శాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కార్మికులకు అవకాశం కల్పించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

'2021 మార్చి 31 నుండి వరంగల్ నగర ము న్సిపల్ కార్పొరేషన్‌లో ఆదినారాయణ కాంట్రాక్టర్ పేరుతో 452 మందిని కార్మికులుగా తీసుకొని పని కల్పిస్తామని, అందుకు నెలకి 12,000 రూపాయల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని అనే కమందికి ఆశలు పెట్టి, సుమారు 550 మంది వద్ద రెండు నుండి ఐదు లక్షల వరకు డబ్బులు వసూలు చేసుకున్నారు. అందులో 450 మందికి మాత్రమే పని కల్పించి, మిగతా వారికి కనీసం డబ్బులు కూడా రిటన్ ఇవ్వకుండా పేదల జీవితాలతో ఆటలాడు కుం టున్నారు. త్వరలో నింపబోయే 250మంది కార్మికు లలో బాధిత కార్మికులకు అవకాశం కల్పించాలి.' అని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బరుపట్ల మహేష్, టి ఉప్పలయ్య విమర్శించారు. ఆదివారం హనుమకొండ ధర్నా చౌక్ ఏకశిలా పార్కు వద్ద గౌరవ సలహా దా రులు మారపక అనిల్ అధ్యక్షతన బాధితుల సమా



వేశం, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథు లుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ నాటి (2021) కార్పొరేషన్ పాల కవర్గ ప్రజాప్రతినిధులు, అధికారు లను అమాయక నిరుద్యోగ పేదలకు కార్పొరేషన్‌లో పని చేయించే అవకాశం కల్పించాలని కోరారన్నారు. దీంతో రూ. 2లక్షల నుండి ఐదులక్షల వరకు డబ్బు లు ముట్ట చెప్పిన వారికి అపాయిం ట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారని అన్నారు. నెల నుండి 13 నెలల వరకు వివిధ వార్డు లలో పని చేయించుకొని, అటెండెన్స్ తీసుకొని, కొన్ని నెలల పాటు వేతనాలు చెల్లించినట్టు గుర్తు చేశారు. సంవత్సరం తర్వాత పని లేదంటూ సుమారు 80 మందిని నిర్దాక్షణంగా వెళ్లగొట్టడం జరి గిందని వాపోయారు. అమాయక పేదలు, బంగారం పుస్తెలు అమ్ముకొని, ఫైనాన్సుల వద్ద, వడ్డీ వ్యాపా రుల వద్ద, లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి డబ్బులు చెల్లిస్తే, మ మ్మల్ని ఎందుకు తీసేసారని అడిగితే దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. 2024 సెప్టెంబరు 24న కౌన్సిల్ ఆమోదంతో త్వ రలో 250 మంది కార్మికులను తీసుకోవాలని నిర్ణ యించడం జరిగింది అన్నారు. ఆ 250 మందిలో ఆర్థికంగా నష్టపోయిన, మోసపోయిన అమాయక యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశా రు. కార్పొరే షన్ పాలకవర్గం అధికారులు ఆశలు పె ట్టడం వల్ల, లక్షలాది రూపాయలు డబ్బులు మధ్య ద ళారులకు ఇచ్చి మోసపోయిన వారికి పని కల్పిం చాలని కోరారు. లేదంటే పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు కొర్నేలు, నాగరాజు, లక్ష్మణ్, మాతంగి బిక్షపతి, రాహుల్ పాల్గొన్నారు.

దుర్వినియోగం జరగలేదు

- ఎలాంటి విచారణకైనా సిద్ధం : ఐసెట్ కన్వీనర్ నరసింహాచారి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐసెట్- 2024 పరీక్ష చెల్లింపుల విషయంలో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని ఐసెట్ కన్వీనర్, కామర్స్ ప్రొఫెసర్ నర్సింహాచారి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ కామర్స్ విభాగంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐసెట్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగలేదని నిజనిర్ధారణ కోసం విచారణకు నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నానని, కావాలనే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిబంధనల ప్రకారమే ఉన్నత విద్యామండలికి డబ్బుల చెల్లింపులు జరిగాయని అందులో ఎలాంటి అక్రమాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. ఎంబీఏ, ఎంకాం ఎంట్రెన్స్ కోసం ఐసెట్ పరీక్షకు 113 సెంటర్లలో పరీక్షలు నిర్వహించామని, విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఐసెట్ పరీక్షలను పకడ్బందీగా సమర్థవంతంగా నిర్వహించామని చెప్పారు. 15 సంవత్సరాలుగా కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అందరి క షితో ఐసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. విద్యార్థుల సంఖ్య, సెంటర్లు పెరిగిన నేపథ్యంలో ఖర్చులు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని విభాగాలకు అనుభవజ్ఞులు ఉంటారని, ఖర్చులను నగదు రూపంలో డబ్బు చెల్లిస్తామన్నారు. వర్సిటీలోని కొంతమంది అధికారులు తనపై అవినీతి అక్రమాలకు తెరలేపుతున్నారని, యూనివర్సిటీ పేరు ప్రతిష్టలకు భంగం కలిగించే అధికారుల విషయంలో మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు పునరాలోచించాలన్నారు. గతంలో వీసీగా పనిచేసిన తాటికొండ రమేష్ కాలంలో ఐసెట్ నిర్వహణ జరిగిందని ఆ విషయంపై ప్రస్తుతం పనిగట్టుకుని కొంతమంది నిందారోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కావాల్సి నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నవారి బండారాన్ని బయటపెడతానని, అతను చేసిన అవినీతి, అక్రమాలను త్వరలోనే వెల్లడిస్తానని నర్సింహాచారి హెచ్చరించారు. కొత్త వీసీ వచ్చిన తర్వాత పదవుల కోసం కొందరు చేస్తున్న కక్షసాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

'ఈసీఎంఓ'తో చికిత్స విజయవంతం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



తీవ్రమైన శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న ఇన్ఫ్యూయేంజా, న్యుమో నియా బాధితురాలికి యశోద హాస్పిటల్‌లో విజయవంతంగా ఈసీఎంఓ సపోర్టు తో చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ చీఫ్ కన్సల్టెంట్, క్రిటికల్ కేర్ హెచ్ ఓడి డాక్టర్ కెసి మిశ్రా తెలిపారు. ఆదివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కెసి మిశ్రా మాట్లాడుతూ.. అక్టోబర్ 27న వరంగల్‌కు చెందిన 50 ఏండ్ల వాముసాని శ్రీవాణి అనారోగ్య పరిస్థితుల్లో యశోద హాస్పిటల్‌కు వచ్చినట్టు చెప్పారు. అధునాతన ఈసిఎంఓ సపోర్టుతో చికిత్స అందించామని అన్నారు. అధునాతన వైద్య పరికరాలతో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన ప్రపంచ స్థాయి వైద్యం అందించేందుకు యశోద హాస్పిటల్స్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

'పెట్రోల్ బంక్'లో కల్తీ కలకలం ?

నవతెలంగాణ-వేలేరు



ప్రస్తుత జీవనశైలిలో తెల్లవారింది మొదలు వాహనాలు లేనిదే ఏ ఒక్కరూ బయటకు వెళ్లడం లేదు. బైక్ కార్ అనే తేడా లేకుండా ఏదో ఒక వాహనంలో దానికి సంబంధించిన ఆయిల్ నింపుకొని తమ ప్రయాణాన్ని ప్రయాణికులు కొన సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో కల్తీ ఆయిల్ దందా సాగుతోందని ప్రజలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలాన్ని ట్రాక్టర్‌తో దున్నేందుకు డీజిల్ తీసుకొని వెల్లగా అది తెల్లగా ఉండడం గమనించి తిరిగి బంక్ నిర్వాహకులకు అప్పజెప్పారు. అయితే నిర్వాహకులు మాత్రం ఇందు లో ఎటువంటి కల్తీ జరగలేదని ఇన్వాయిస్ లో ఉన్న విధంగానే డెన్సిటీ, టెం పరేచర్ ఉన్నాయని పేర్కొన్నారు. కాగా గ్రామస్తులు మాత్రం పలుమార్లు ఇలా జంగినా ఓర్చుకున్నామని ఇప్పుడు సహించేది లేదన్నారు. బంకులో కనీస వస తులైన వాటర్,ఎయిర్ వంటి సదుపాయాలు లేవని నిర్వాహకుల పై ప్రజలు మండిపడుతున్నారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు గుమిగూడారు. విజిలెన్స్ అధి కారులు తనిఖీలు మానేసి మామూల్ల మత్తులో నిద్రిస్తున్నారని ప్రజలు బాహటంగా చర్చించుకోవడం గమనార్హం.



బాధితులకు మొబైల్స్ అప్పగింత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ కమిషనరేట్ హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మొ బైల్ ఫోన్స్ అజాగ్రత్తగా పోగొట్టుకున్న వారు దొంగలించిన బడిన వారి మొబైల్స్‌ను ఆదివారం హనుమకొండ సీఐ వై సతీష్ ఆదేశాలతో సెయిర్ ఆపరేటర్ హెూంగార్డ్ అశోక్ ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ ద్వారా బాధితులకు 11 మొబైల్ ఫోన్స్ అప్పగించారు. ఇప్పటివరకు హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 410 మొబైల్స్ ఫోన్స్ పోగొట్టుకున్నట్టు ఫిర్యాదులు రావ డం జరిగింది. ఇప్పటివరకు 381 మొబైల్స్ ఫోన్స్ ను ఫిర్యాదుదారులకు రికవరీ చేసి అందించడం జరిగింది. ఇంకా పెండింగ్ ఉన్న వాటిని ఇతర రాష్ట్రాలలో ఉన్నట్టుగా సమాచారం ఉందని, వాటిని కూడా తెప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. మొబైల్ ఫోన్స్ ను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచిత వ్యక్తులకు ఫోన్స్ ను ఇవ్వరాదని అపరిచిత వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోనులను అమ్ముతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని తీసుకోకూడదు అన్నారు. అమ్ముతున్న వారి స మాచారం స్థానిక పోలీస్ వారికి అందించాలనాన్నరు. ప్రస్తుతం సైబర్ నెట్‌వర్క్ ద్వారా జరుగుతున్న నేరాలను అరికట్టాలని, మొబైల్స్ రిపేరుకు తీసుకువచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.



నూతన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-హసన్ పర్తి

హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో గల ఎఫ్సీబా ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వాహకులు, గిన్నారపు సదానందం ఆది వారం నూతనంగా ఎంపికైన పదిమంది (ఏడుగురు) ఉపాధ్యాయులు ,(ముగ్గురు) లెక్చరర్లు లను ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సదానందం మాట్లాడుతూ... పేదరికానికి విద్య అడ్డు రాదని ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతావారు సైతం చదువుల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం నూతనంగా ఉపాధ్యాయులైన. ఆరెపల్లి శివాజీ డిగ్రీ కళాశాల లెక్చరర్, మంచాల అనూష జూనియర్ కళాశాల లెక్చరర్, ఆడెపు వనజ జూనియర్ కళాశాల లెక్చరర్, వల్లాల నీరజ దాసి శారద గోదర రవి చందర్ ఆరెల్లి రాజేష్ తోకల సబితలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్‌లు నద్దునూరి చేరాలు, చిర్ర స్వప్న తిరుపతి గౌడ్, ఉపాధ్యాయులు సుర రవీందర్, రమేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మేక రాజిరెడ్డి, రాజ మమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషబోయిన రాజ య్య, చిన్న బాబు, గిన్నారపు పాల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

డయల్ యువర్ ఎమ్మెల్యేకు స్పందన

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామస్తులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి మోటర్ కావాలని కోరారు.వెంటనే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు 15 హెచ్‌పి ఓపెన్ వెల్ పంపుసెట్ బిగించడం జరిగింది. ఎమ్మెల్యేకు కృతజ్ఞతగా సిద్ధాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మండల నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల ఉపా ధ్య క్షుడు మంద రాజు, వీసం సురేందర్‌రెడ్డి, అరెల్లి వెంకట్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సవాళ్ళను ఎదుర్కోవడంలో యువత ముందుండాలి

కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సామాజిక, ఆహార అభద్రత సవాళ్ళను ఎదుర్కోవడంలో యువత ముందుండాలని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.ఆదివారం వరంగల్ కిట్స్ కళాశాలలో హ్యుమానిటీ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెం టర్(సాక్), వరంగల్ కిట్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో కరుణ, సామాజిక బా ధ్యత విశేషమైన సంజ్ఞలో "ఫీడ్ ది నీడ్" అనే పేరుతో ఒక ప్రభావవం తమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ ఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ... ఫీడ్ ద నీడ్ సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం ఎంత ముఖ్యమో, సామాజిక స్పృహ, దయగల వ్యక్తులను అభివృద్ధి చేయడంలో విద్యా సంస్థల పాత్రను పటిష్టం చేసింద న్నారు. ఈ చొరవ అవసరమైన కుటుంబాలకు భోజనం, ఆహార సామాగ్రి ని అందించడమే కాకుండా ఆహార అభద్రత, సామాజిక సవాళ్లను ఎదుర్కో వడంలో సమాజ ప్రమేయం ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, ప్రొఫెసర్ ప్రొఫె సర్ శ్రీలత, అసోసియేట్ డీన్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎం. నర్సిం హారావు, అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరాచారి, హ్యు మానిటీ క్లబ్‌సి ఫ్యాకల్టీ ఇన్‌చార్జి డాక్టర్ జి. శ్రీనివాసరావు, హ్యుమానిటీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అబూ బకర్, సంయుక్త కార్యదర్శులు బి ఈశ్వర్ దత్తు, టి సంజన, విహ షిత, ఎ. అభిచరణ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై ముళ్లపొదల తొలగింపు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని గట్లకానీపర్తి గ్రామం నుండి నరసింహుల పల్లె వెళ్లే దారిలో పిన్న చెరువు (పింజెరువు) కట్టమీద పెరిగిన ముళ్ళపొదలను ఆదివారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డోజర్ తో తొలగించారు. వాహనాలు వెళ్లడానికి అనుకూలంగా చేయడంతో గ్రామ ప్రజలు గ్రామ అభివ ద్ధి కమిటీ సభ్యులను అభినందించారు.



అంతర్గత రోడ్లను, సైడ్ డ్రైన్‌లను ఎమ్మెల్యే నాయిని పరిశీలన

నవతెలంగాణ-సుబేదారి

అంతర్గత రోడ్లను, సైడ్ డ్రైన్ లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు.ఎమ్మెల్యేసమస్యల పరిష్కారంలో భాగంగా 31 డివిజన్ పరిధిలోని నంది విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో జులైవాడ ప్రాంతాల నుంచి వర్షపు నీరు నేరుగా నంది హిల్స్ కాలనీ మీదుగా వెళుతున్న పరిణామం లో చాలా ఇల్లు వరద ఉధృతికి గురైనవిషయాన్ని స్థానికుల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నా మని ఐదేళ్లలో ప్రతి కాలనీలను అన్నిరకాలుగా అభివ ృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం రోజు సంబంధిత అధికారులు కాలానిలో పర్యటించి నివేదికలు అందించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. స్థానిక ంగా ఉన్న పంచముఖ ఆంజనేయ ఆలయంలో స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు.



తెలంగాణ సాధనలో ఉద్యమకారులే పునాది

నవతెలంగాణ -హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులే పునాది రాళ్లు అని తెలం గాణ ఉద్యమకారుల ఫోరమ్ వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు చిలు వేరు రమేష్ అన్నారు. ఆదివారం హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రా మంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మా ట్లాడుతూ రాష్ట్రం సాధించిన నుండి రెండు సార్లు రాష్ట్రాన్ని పాలించిన పాల కులు ఉద్యమకారుల పేరెత్తకుండా పాలించి, ఇప్పుడు ఫాం హౌస్ లకి పరి మితమయ్యారని ఏద్దేవా చేశారు. ఉద్యమమే ఊపిరిగా ఫోరం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 33 జి ల్లాలు కలియతిరిగి ఉద్యమకారుల హక్కుల కోసం ఆనాటి మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన మరుక్షణమే కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తుక్కుగూడ బహిరంగ సభలో తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియమ్మతో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్త అని మాట ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ. 5లక్షలు,ప్రతి నెల రూ. 25వేల ఫించన్,బస్ రైల్వే పాస్ సౌకర్యం, హెల్త్ కార్డు, గుర్తింపు కార్డు ఇవ్వాలని అన్నారు. ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రేవంత్ రెడ్డి మేనిఫెస్టో కమిటీతో చర్చించి సత్వరమే న్యాయం చెయ్యాలని కోరారు. లేదంటే మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్‌యాదవ్, మండల అధ్యక్షులు బుర్ర ర వీందర్‌గౌడ్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్, మాజీ కో ఆప్షన్ అక్బర్, ఉద్యమకారులు భిక్షపతి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



అండర్ పాస్ నిర్మించాలని గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-ఎల్కతుర్తి

జాతీయ రహహరి(ఎన్‌హెచ్-563)పై అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలం లోని కోతుల నడుమ గ్రామంలో కరీంనగర్ వరంగల్ జా తీయ రహదారిపై ఆదివారం సాయంత్రం గ్రామ స్తులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ భారీగా స్తం భించింది. సంఘటన స్థలానికి సీఐ పులి రమేష్ వెళ్లి సంబంధిత అధికా రులకు వివరాలు పంపిస్తానని సముదాయించడంతో వారు ఆందోళన విరమింశారు.

నవతెలంగాణ
నమ్మగిన తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం అక్టోబర్ 28, 2024

మతిస్థిమితం లేని మహిళను ఇంటికి చేర్చిన సఖి సీఏ గాయత్రి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మతిస్థిమితం లేని మహిళను సఖి సిఏ గాయత్రి సొంత ఇంటికి చేర్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గిద్ద ముత్తారం గ్రామంలో మతిస్థిమితం లేకుండా పది రోజుల నుండి ఉన్న వృద్ధ మహిళని సఖి సెంటర్ కు తీసుకొచ్చి భోజనం పెట్టించి వివరాలు ఆరా తీశారు. పేరు పెండల వనమ్మ , గ్రామం జంగాలపల్లి, ములుగు మండలానికి చెందినదిగా గుర్తించారు. ఆమె కొడుకు ఆచూకీ సేకరించి తల్లిని కొడుకు దగ్గరకు చేర్చినట్టు సఖి సీఏ గాయత్రి తెలిపారు. ఆమెకు వైద్యం అందిస్తే తిరిగి మాములు స్థితికి వస్తుందని, పెండల వనమ్మ కొడుకు పెండల సురేష్, అల్లుడు,బండి శ్యామ్‌కు సూచించారు. ఆ వృద్ధ మహిళని తన కొడుకు ఇంటినుండి వెళ్ళిపోయిన నాటి నుండి తల్లి కోసం వెతకని చోటు లేదని, చివరికి సఖి కేంద్రం తమ తల్లిని క్షేమంగా అప్పగించినందుకు వనమ్మ కొడుకు, అల్లుడు సఖి సీఏకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరేండ్లుగా పడకేసిన 'పశు బీమా' పథకం

- ఏటా మృత్యువాత .. నష్టపోతున్న పోషకులు

నవతెలంగాణ-మల్హర్ రావు

పశుబీమా అమలు కాకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మండలంలో వ్యవసాయం తర్వాత రైతులు ఎక్కువగా పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించే వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలను కొనసాగిస్తే ఆర్థిక ప్రగతి సాధ్య మవుతుంది. ప్రభుత్వం చేయూతనందిస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఆరేళ్లుగా పశుబీమా పథకం నిలిపివేయడంతో ఇక్కట్లు పడుతున్నారు. పాడి పశువులు అనారోగ్యం, ఇతర కారణాలతో మృత్యువాత పడుతుండడంతో పోషకులు నష్టపోతున్నారు.



పశుబీమా పథకాన్ని 2017-18 వరకు గత ప్రభుత్వం అమలు చేసింది. ఆరేళ్లుగా ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులు రోడ్డు, విద్యుత్ ప్రమాదాలు, అనారోగ్యం కారణం గా చనిపోతున్నాయి. మేలు జాతి పాడి పశువులకు రూ. లక్షల్లో డిమాండ్ ఉంది. అనివార్య కారణాలతో పశువుల మ తి చెందితే రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయి అప్పుల్లో కూరుక పోతున్నారు.గతంలో బీమా కోసం యజమాని కొం త చెల్లిస్తే ప్రభుత్వం కొంత మొత్తం జమచేసేది.ఏదైనా ప్రమాదంలో జీవాలు చనిపోతే ఆయా సంస్థల నుంచి గతంలో వాటి రకాన్ని బట్టి రూ.50 వేల వరకు పరిహారం అందేది. దీంతో పశువులు మృత్యువాత పడిన వచ్చిన బీమా డబ్బులతో రైతులు పశువులను మళ్ళీ కొనుగోలు చేసుకొని భరోసాగా ఉండేవారు. పథకం నిలిచిపోవడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు.

మల్హర్‌రావు మండల వ్యాప్తంగా మొత్తం 10 వేలకు పైచిలుకు పశువులున్నాయి. ఏటా పదుల సంఖ్యలో పశువులు అనారోగ్య పిడుగులు పడి, రోడ్డు, రైలు ప్రమాదాల్లో మృతిచెందుతున్నాయి. పలుమార్లు లంపీస్కిన్ తదితర వ్యాధులు సోకి ఆవులు, ఎద్దులు మ త్యువాత పడుతున్నా యి. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకంలో పంపిణీ చేసిన గొర్రెలకు మాత్రమే బీమా వర్తింపజేసింది. ప్రస్తుతం గొర్రెలు, ఆవులు, ఎద్దులు, గేదెలకు బీమా సదుపాయం లేక పోవడంతో రైతులు నష్ట పోతున్నారు. ప్రైవేటు బీమా కంపెనీలను ఆశ్ర యించి బీమా చేయించాలంటే సుమారు రూ.50వేలు ఉన్నా పశువుకు రూ.4 వేలు ఖర్చవుతుందని వాపోతున్నారు. ప్రభుత్వం పశుబీమా పథకాన్ని అమలు చేసి 50శాతం నిధులు కేటాయించి ఆదుకోవాలని పశు పోషకులు కోరుతున్నారు.

పథకాన్ని పునరుద్ధరించాలి...

మండలంలో వందల కొద్ది జీవాలకు బీమా చేయించడం కష్టమవుతుంది. బీమా కోసం ప్రయివేటు కంపెనీలను ఆశ్రయిస్తే డబ్బులు అధికంగా ఖర్చు అవుతుంది. అందుకే పశువుల యజమానులు వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం పశుబీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలి. రైతుల వాటా కలుపుకొని ప్రీమియం చెల్లించాలి.

-అక్కల బాపు యాదవ్, గోళ్లకుర్మ సంఘం

అధికారులకు నివేదించాం : పశువైద్య సిబ్బంది

రైతుల వద్ద ఉన్న పశువులకు బీమా సదుపాయం కల్పించలేదు. ప్రైవేటుగా బీమా చేసుకుంటే నష్టం జరిగినప్పుడు పరిహారం అందుతుంది. గతంలో రైతులు కొంత చెల్లిస్తే ప్రభుత్వం కొంత మొత్తం చెల్లించి బీమా కల్పించేది. ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదించాం.

ప్రతి ఇల్లు సర్వే చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



త్వరలో చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వేలో ప్రతి ఇల్లు సర్వే చేయా లని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై ఆదివారం రెవెన్యూ, పంచాయతీరాజ్, సంక్షేమ, ప్రణాళిక, డిఆర్డీఓ, మున్సి పల్‌శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియ నిర్వహణకు 933 ఎన్యూమరేటర్లు అవసరం ఉన్నదని తెలిపారు. 10మంది ఎన్యూమరేటర్లుకు పర్యవేక్షణకు ఒక మండలస్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించనున్నట్లు తె లిపారు. పంచాయతి కార్యదర్శులు, అంగన్ వాడి సిబ్బంది, డిఆర్డీఏ సిబ్బంది ఎన్యూమరేటర్లుగా నియమించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వ హించే శిక్షణా కార్యక్రమంలో ట్రైనర్లు పాల్గొని తదుపరి మండలస్థాయిలో సర్వే టీములకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సర్వే ప్రక్రియ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సోమవారం ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లుకు నియామకపు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తె లిపారు. ప్రతి రోజు సర్వే వివరాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని తెలి పారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా డేటా ఎంట్రీ చేసేందుకు సిబ్బం దిని నియమించి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సిబ్బంది ని ఎంపిక చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ అవినాష్, సీపీఓ బాబురావు, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్డీఓ మంగిలాల్, అన్ని మండలాల తహసీ ల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉం టుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మంజునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి రూరల్ గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 99మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.20లక్షల విలువగల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్‌ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో దరఖాస్తు చేసుకున్నన లబ్ధిదారులకు నలభై రోజుల్లో చెక్కులు అందిస్తున్నామని బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సదుపాయాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యా వైద్యం రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, ఏ సమస్య వచ్చినా తన ద ష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్, టీ పిసిసి సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, రామచంద్రయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



'తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. టియుఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్లలో ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నెరవేర్చి ఉద్యమకారులకు బంధువుగా మారాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాల్లో వాటను అందజేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఉద్యమ కారులకు 10 శాతం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ అమరవీరులు, ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, రాష్ట్ర కో-కన్వీనర్ దుబాసి పార్వతక్క, మహిళా మండల అధ్యక్షురాలు బండారి యశోద, రాష్ట్ర నాయకురాలు గడ్డం సమ్మక్క, ఉద్యమ కారులు షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య వైద్యం అందించాలి : డీఎస్‌పీ

నవతెలంగాణ-గణపురం



బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత వైద్యం, విద్య అందించాలని ధర్మ సమా జ్ పార్టీ(డీఎస్‌పీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోగీల జితేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం కరపత్రాలను మండల కన్వీ నర్ కుర్రి స్వామీనాథన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్య, వైద్యం, భూమి, ఇల్లు, ఉపాధి అవకాశాలను కల్పించాలని, 5 అంశాల పై ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందని అ న్నారు. నవంబర్ 3న హైదరాబాద్‌లో జరిగే ధర్మ సమాజ్ పార్టీ కార్యక ర్తల మహా సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ అధ్యక్షుడు ఇంజపెల్లి విక్రమ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

నవతెలంగాణ-చిట్యాల

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన గోల్ల సాంబయ్య అనారోగ్యానికి గురి కాగా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినట్టు తిరుపతి పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలు అనారోగ్యం పాలైనప్పుడు ఆసుపత్రి ఖర్చులకోసం చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తుందని పేర్కొన్నారు. నిరుపేదలు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, గోపాలపురం గ్రామ మాజీ సర్పం చ్ దుప్పటి శ్రీనివాస్, ఐఎన్‌టీసీ నాయకులు చల్ల ఐలుమల్లు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలం పెద్దంపేట కి చెందిన చిడం శ్రీనివాస్‌కు రూ.2,50,000 విలువైన ఎల్‌ఓసీ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మంజూరైంది. ఆదివారం మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్‌రావు,పలిమెల మండలాలకు చెందిన లబ్ధిదారులకు 48 సీఎంఆర్ చెక్కులు మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేయించారు. శనివారం నేరుగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. మహా ముత్తారం మండలంలో కొర్లకుంట, యామన్‌పల్లి, బోర్ల గూడెం, మహాదేవపూర్ మండలంలో మాహదేవ్‌పూర్, బెగ్లూర్, రాపల్లి కోట, ఎలకేశ్వరం, పలిమెల గ్రామాల లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్టు మంత్రి పీఏ తెలిపారు.

మత్స్య కార్మికుల ఆదాయం పెంపొందించేందుకే చేపపిల్లల పంపిణీ

గత ప్రభుత్వ హయాంలో గొర్రెలు, చేపల పంపిణీలో అవినీతి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

మత్స్య కార్మికుల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌటకుంటలో ఉచిత చేప పిల్లలను చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ జిల్లా అధికారి అవినాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 24 సొసైటీ సంఘాల ద్వారా 153 చెరువులు ఉండగా 18 లక్షల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కారణంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఆలస్యం అయిందని అన్నారు. ఈనెల 4వ తేదీ నుండి పిల్లలు పంపిణీ చేస్తున్నప్పటికీ ఇప్పటికే జిల్లాలో ఎనిమిది మండలాల్లో పంపిణీ పూర్తయిందని తెలిపారు. వారం రోజుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే సహించేది లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొంతమంది మత్స్య కార్మిక సంఘాల నాయకులు అంతే తామే అన్నట్లు వ్యవహరిస్తూ కార్మికులను పొట్ట గొట్టుతున్నారని, అట్లాంటి వారిని సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి చెరువులో మత్స్య కార్మికులు చేపలు పట్టుకునేందుకు వీలుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ ఆయాంలో గొర్రెలు, చేప పంపిణీ పథకాల్లో అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు రూ.10లక్షల38 వేలవిలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎస్‌ఎస్‌ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, మోడం ఉమేష్ గౌడ్, పున్నం రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బుగులోని జాతర చైర్మన్ రొంటల వెంకటస్వామి, నాయకులు మేకల బిక్షపతి, పట్టెం శంకర్, బోట్ల తామస్, కొలెపాక సాంబయ్య మైస బిక్షపతి, నిమ్మల విజేందర్, పాత పెల్లి సంతోష్, మటిక సంతోష్‌కేసి రెడ్డి ప్రతాపరెడ్డి, నీరటి భద్రయ్య వావిలాల రమేష్, సూదన బోయిన ఓం ప్రకాష్, నాంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు నిబంధనలు ఉల్లంఘించొద్దు

- ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

గ్రామీణ వైద్యులు నియమ, నిబంధనలకు విరుద్ధంగా వెళ్లి ఇబ్బందులకు గురికావద్దని, పరిమితికి మించిన వైద్యం చేయొద్దని,ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ సూచించారు. ఆదివారం మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామ పరిధి పెద్దవాగు ఆవరణలో మండల మాజీ అధ్యక్షుడు కాసర్ల రాజ్‌కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణలకు వ్యతిరేకంగా లేదన్నారు. పారా మెడికల్ శిక్షణ తరగతులు పునర్ ప్రారంభం కోసం ఆయా నియోజకవర్గవర్గాల్లో, మండలాల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలన్నారు.గ్రామీణ వైద్యులు ఐక్యంగా ముందుకు వెళుతు హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఆర్ఎంపీ, పీఎంపీ మహాముత్తారం మండల కమిటీ ఎన్నిక





తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మహాముత్తారం మండల నూతన కమిటీని ఆదివారం మండలంలోని నిమ్మగుడెంలో ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ తెలిపారు. అధ్యక్షుడుగా ముదురు కోళ్ల రవి, ఉపాధ్యక్షులుగా కొండి రాజు, ఎర్నేని నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా శనిరపు శంకర్, కోశాధికారిగా సగ్గెం మహేష్, గౌరవ అధ్యక్షుడుగా వెన్నెంపల్లి సుధాకర్ ఎన్నికయ్యారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీడుదొడ్ల రాజు, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్, రఘు, సీనియర్ వైద్యులు, సమ్మయ్య, వై కుంటం, సతీష్, రవి, రాజ్‌కుమార్ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను సన్మానించిన ఓసీ-త్రీ కార్మికులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బసవరాజుపల్లి ఓసి త్రీ కార్మికులు ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఓసి త్రీ ప్రైవేట్ కార్మికులు (ట్రక్ ఆపరేటర్స్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి ప్రైవేట్ కార్మికులకు దసరా బోనస్ రూ.5000 ఇచ్చి కార్మికుల కుటుంబాలలో పండుగ వాతావరణం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్, బాలకృష్ణ పటేల్, లక్ష్మీనారాయణ, సురేందర్, ఉపేందర్, శివ,సంపత్, సతీష్, చందా రమేష్, రాజు అంబటి, రాజు, అంజయ్య, రవీందర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

- ఎస్సై రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం

గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను నియంత్రించేందుకు ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని గణపురం ఎస్సై రేఖ అశోక్ కోరారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి మండల కేంద్రంలోని ఐరన్ హార్డ్వేర్, ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్, దుకాణ సముదాయం యాజమాన్యం ఆధ్వర్యంలో రూ 60 వేల రూపాయలను ఎస్సై రేఖ అశోక్‌కు అందజేసి అనంతరం వారిని శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐరన్ హార్డ్వేర్, ఫర్టిలైజర్ షాప్, దుకాణ సముదాయ యాజమాన్యాన్ని ఎస్సై అశోక్ అభినందించారు.



రేగులగుడెం యాదవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామ అఖిల భారత యాదవ సంఘం మహాసభ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైయింది. గ్రామశాఖ గౌరవ అధ్యక్షులు జాగరి ఓదేలు యాదవ్, అధ్యక్షులుగా జాగరి వెంకటస్వామి యాదవ్, ఉపాధ్యక్షులుగా పర్సవేని ఓదేలు యాదవ్,గేళ్ళ రాజు యాదవ్,జాగరి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జాగరి సమ్మయ్య యాదవ్, కోశాధికారి మాదరబోయిన కుమారస్వామియాదవ్, సలహాదారుగా జాగరి రాజయ్యయాదవ్ తోపాటు ఐదుగురు కార్యవర్గవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బనవేన ఐలయ్య గడవేన దేవేందర్ యాదవ్, శ్రీషేలంయాదవ్, సమ్మయ్య యాదవ్, ఓదేలుయాదవ్,కుమారస్వామి యాదవ్, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.



విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1988-89 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైస్కూల్‌లో 'అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత దండు రమేష్ వహించగా, ముఖ్య అతిథులుగా పూర్వ ప్రధానోపాధ్యాయులు గనకోట నరహరి,,గట్టు మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రవీందర్,మిర్యాల దిలీప్ రావు, జలపతిరావు, కోట సమ్మయ్య, రమాదేవి, ఓదెల గీత, శారదా, కళావతి, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బెగళూరు గ్రామానికి చెందిన దోమల రమేష్ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఇటీవల ప్రమాదవశాత్తు లారీ ఆక్సిడెంట్‌లో చనిపోయాడు. ఇతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి నిరు పేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి టీం సభ్యులు ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, నేన్నెల రాకేష్, ఉదారి హరీష్, తిరుపతి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంను ఢీకొట్టిన కారు...ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ సమీపం ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనానికి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో మండల కేంద్రానికి చెందిన చిలుమోజు భరత్, లాస్య దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. గణపురం నుండి గాంధీనగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా యూనియన్ బ్యాంక్ ముందు కారుతో అతివేగంగా వెనుక నుండి వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. వీరిని వరంగల్ కు తరలించినట్టు స్థానికులు తెలిపారు.

పచ్చని పొలాల్లో పిచ్చుక గూళ్ళు..

నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

గతంలో వ్యవసాయ బావులు చాల పెద్దగా వెడల్పుగా వున్న కాలములో బావి అంచుకు పైన వివిధ రకాల పక్షులు పెద్ద సంఖ్యలో గూళ్ళు అల్లుకునేవి. చిన్న పిల్లలు వీటిని చూసి ముచ్చట పడి పోయేవారు.





చర్చి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలి

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలో పెద్ద చర్చి అభివృద్ధి కోసం నిధులు మంజూరు కోసం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హన్మకొండ కనకదుర్గ కాలనీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసం నందు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి మండల కేంద్రంలో ఉన్న పెద్ద చర్చి అభివృద్ధి కోసం చర్చించారు. అలాగే చర్చికి ఎమ్మెల్యే నిధుల నుండి గ్రాంట్ విడుదల చేయాలని కోరగా ఎమ్మెల్యే శ్రీహరి సానుకూలంగా స్పందిపించి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వివిధ అభివృద్ధి పనుల కోసం స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య చర్చించారు. . వారితో పాటు పాస్టర్ క్రిస్టఫర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలి

ఎమ్మెల్యేను కలిసిన వెంకటాద్రిపేట గ్రామస్తులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వెంకటాద్రిపేట గ్రామస్తులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకటాద్రిపేట నుంచి గుండ్ల సాగర్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు గ్రామ నాయకులు తెలిపారు. గత సంవత్సర కాలంగా రహదారి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే కడియం సానుకూలంగా స్పందించారని కాంట్రాక్టర్‌తో మాట్లాడి మూడు నెలల్లో పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదులతో రూ.80లక్షలు వెచ్చించి వడ్డెగూడెం వరకు చెరువులని నింపి సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కందుల రఘుపతి, ఎన్నకూస కుమార్, రమేష్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కుడిశాల రవి, వెంకట్ రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కనకం మధుకర్, రవీందర్, యాకోబు, ప్రసాద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జఫర్‌గడ్



టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్ ఎన్నికల పరిశీలకులుగా, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను దిగువ పేర్కొన్న కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడుగా భూక్యా వంశీకృష్ణ(జెడ్పీహెచ్ఎస్, హిమ్మత్‌నగర్), ఉపాధ్యక్షులుగా భూక్యా బాలోజీ (పీఎస్, తిడుగు), ఉపాధ్యక్షురాలిగా ఆర్.ఉద యశ్రీ(జెడ్పీ హెచ్ఎస్,తిమ్మంపేట), ప్రధానకార్యదర్శిగా భాను ప్రకాశ్ (పీఎస్, మగ్దుంతండా), కోశాధికారిగా వంగ నాగరాజు (పీఎస్, గువ్వల గూడెం), ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా అయిత కృష్ణ మోహన్ కిరణ్ లు(జెడ్పీహెచ్ఎస్,తిమ్మంపేట) ఎన్నికయ్యారు. చివరగా ఎన్నికైన కార్యవర్గంతో మంగు జయప్రకాశ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం పదవ తరగతి 1997-98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థు లు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తమకు విద్యను అందించిన గురువుల సేవలను గుర్తు చేసుకుంటూ వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తదుపరి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్న రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సింగరాజు సదానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో తను చదువుకున్న పాఠశాల, తోటి విద్యార్థుల జ్ఞాపకాలు కలకాలం గుర్తుండి పోయే మధురానుభుతులు వాటిని 26 సంవత్సరాల తర్వాత గుర్తు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈసమ్మేళనాన్ని భవిష్యత్తులో కొనసాగిస్తూ ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నమోదుకు సహకరించాలని కోరారు. గ్రామంలో గుడి కన్నా బడి పవిత్రమైనదని, బడి ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించే అవకాశం ఉంటుంది కాబట్టి ఊరి బడిని వృద్ధిలోకి తీసుకురావడం ఎంతో కీలకమన్నారు. ఆకర్తవ్యాన్ని ఈసమ్మేళనం సఫలీకృతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.25 వేల విలువైన ఆంప్లిఫయర్‌ను బహూకరించారు. ఈకార్యక్రమంలో ఆనాటి గురువులు ఎస్.సదానంద్, జి.కుమార స్వామి, వై.నాగయ్య, వి.మల్లారెడ్డి, బి.సుదర్శన్‌రావు, కె రాజు, ఎ.గిరిజ, కె.రంజిత్ కుమార్, గ్రామస్తులు, 1997-98 బ్యాచ్ విద్యార్థులు 35 మంది పాఠశాల విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

మూడు డీఏలు వెంటనే ప్రకటించాలి: టీపీటీఎఫ్


నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఐదు వాయిదాల కరువు భత్యం (డీఎ) పెండింగ్‌లో ఉండగా రాష్ట్ర క్యాబినెట్ ప్రస్తుతం ఒక్క వాయిదా డీఏ మాత్రమే విడుదల చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి స్పష్టత ఇవ్వకపోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టే ఖర్చులన్ని పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డీఏలకే ఆర్థిక పరిస్థితి ఆటంకం అవుతుందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డీఏలు విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని, జిఒ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు ఓపిక పట్టారన్నారు. పది నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటిస్తుందని, గత ప్రభుత్వం మూడు వాయిదాల డీఏ బకాయి పడితే ఈప్రభుత్వం వచ్చాక మరో రెండు కలువగా మొత్తం అయిదు వాయిదాల డీఏ బకాయి పడిందని, కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మూడు వాయిదాల డీఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క డీఏ మాత్రమే విడుదల చేయడం ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వం వెంటనే మూడు డీఏలు ప్రకటించాలని, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న సాధారణ భవిష్య నిధి, రాష్ట్ర ప్రభుత్వ సాధారణ భీమా, సంపాదిత సెలవు, వైద్య ఖర్చులు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



1978-80 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన మిత్రుడు జి.నాగేశ్వర్ అకాలమరణం చెందినందుకు చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన కుమారుడు జి.సంతోష్‌కుమార్‌కు 1978-80 ఇంటర్ చదివిన మిత్రులందరూ కలిసి రూ.45,350 అందజేశారు. ఈకార్యక్రమంలో ఇ.ప్రతాప్‌రెడ్డి ఎం.వెంకటయ్య, పి.ఆంజనేయులు డాక్టర్ కె.ప్రభాకర్, కె.రాజేశం, రమేష్ దొంకరయ్య, పి.వెంకటేశం, భిక్షపతి రామ్మూర్తి, ఏశనాథం, లక్మారెడ్డిలు పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

మైనార్టీ కాలనీలో పీహెచ్‌సీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

మోడల్ మార్కెట్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. జనగామ పట్టణం మైనార్టీకాలనీలో ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సభకు గుగ్గిళ్ళ లక్ష్మి, చింతల శ్రీలతలు అధ్యక్షత వహించగా మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మైనార్టీ కాలనీలో మోడల్ మార్కెట్ పనులు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులో తేకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. మోడల్ మార్కెట్ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకోవడంతో సీపీఐ(ఎం) పార్టీ పోరాటం నిర్వహించి ప్రభుత్వానికి అప్పజెప్పిందని గుర్తు చేశారు. మోడల్ మార్కెట్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని కోరారు. మైనార్టీ కాలనీలో పీహెచ్‌సీ సెంటర్ లేక పోవడంతో ఈకాలనీ నుండి కిలోమీటర్ల మేరకు జిల్లా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్ళవలసిన



పరిస్థితి ఉందన్నారు. అలాగే గర్భిణీ, చిన్నపిల్లల టీకాల కోసం వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. ఇక్కడనే పీహెచ్‌సీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే ప్రజలను ఐక్యం చేసి పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది





గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, డీవై ఎఫ్ఐ నాయకులు పొతుకునూరి కనుకచారి, ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్న, పార్టీ సభ్యులు దూసరి నాగమణి, ఎండి ఫాతిమా, ఎండి షహనా, ఎండి అమ్మి, రేణుక, పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యదర్శులను ఎన్నుకున్నారు. 14వ వార్డు సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులుగా దూసరి నాగమణి, గుగ్గిల లక్ష్మి, కాంగోరి రేణుక, చింతల శ్రీలత, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా ఎండీ.నజీమాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఖాళీగా ఉన్న వందలాది పోస్టులను భర్తీ చేయాలి



ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్

నవతెలంగాణ-జఫర్‌గడ్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వందలాది మండల విద్యాధికారి పోస్టులు, ఉపవిద్యాధికారి పోస్టులు, ప్రభుత్వ బీఎడ్ కళాశాలల అధ్యాపకుల పోస్టులు, డైట్ లెక్చరర్ల పోస్టులు, 23 జిల్లాల జిల్లా విద్యాధికారి పోస్టులు, జూనియర్ కాలేజి లెక్చరర్ల పోస్టులు వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సాయంత్రం టీఎస్ యూటీఎఫ్ జఫర్ గఢ్ మండల మహాసభ జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో స్తబ్ధత నెలకొందని, వందలాది పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఉన్నత విద్యాసంస్థలు నిర్వీర్యమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తోందని ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలవుతుందని ఆశపడ్డామన్నారు. ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అవిరళ కృషి చేస్తోందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈపర్యాయం కూడా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డినే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు. గత ఆరు సంవత్సరాల పదవీ కాలంలో నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యా రంగ సంక్షేమానికి ప్రభుత్వాలకు అనేక సూచనలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన విద్యా విధానం కాషాయీకరణకు దారి తీస్తోందని దీన్ని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 5ప్లస్3ప్లస్3ప్లస్4 ప్యాటర్న్‌లో అనేక మార్పులు రాబోతున్నాయని వీటిని సరైన రీతిలో అమలు చేయడంలో నర్సిరెడ్డి కీలక భూమిక పోషించగలరన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్ల ఆర్థిక అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజలు ఎన్నో ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని స్వాగతించారని, అయితే ఆశలు నిరాశ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పాఠశాలల విద్యార్థుల పరంగా ఏపీసీ కమిటీల ద్వారా టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల విద్యుద్దీకరణ, పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, సర్వీస్ పర్సన్ నియామకాలు, ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు చేపట్టి స్కూళ్లను బలోపేతం చేయడంలో ప్రభుత్వం కొంత మెరుగ్గా ఉందని అయితే ఈ పరిణామాలు సత్ఫలితాలు సాధించడంలో ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం తనదైన శైలిలో ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విశేష కృషి చేసి అనేక ఫలితాలు సాధించారన్నారు. సామాజిక న్యాయం కోసం విద్యార్థుల వికాసం కోసం నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఈసమావేశంలో జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనాథ్, కోరుకొప్పుల రాజు, భూక్యా వంశీకృష్ణ, భానుప్రకాశ్, వంగ నాగరాజు, బాలమురళీకృష్ణ, అయిత కృష్ణమోహన్, పిట్టల మహేందర్, నల్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్

కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

నవంబర్ 6 తేదీన జనగామ మండలంలోని యర్రగొల్లపహాడ్ గ్రామంలో జరిగే సీపీఎం జనగామ మండల 8వ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జనగామ మండల 8వ మహాసభను జేయప్రదం చేయాలని స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోడ నరేందర్ మాట్లాడుతూ ఈ మహాసభలో గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలను చేర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు 18 గ్రామాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు. పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు ఈ మహాసభ ను జయప్రదం చేయాలని కోరారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలకి శాపంగా మారిందని, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. దేశంలో రోజురోజుకి హత్యలు, హత్య చారాలు పెరిగిపోతునాయన్నారు. ప్రజాసమస్యలు గాలిక వదిలేసారని, మతాల మధ్య చిచ్చు పెడుతూ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నల్లధనం బయటికి తెచ్చి ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తానన్న మోడీ 10



సంవత్సరాలు అయినా రూపాయి కూడా వేసిన పాపాన పోలేదాన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఉసేలేకుండా పోయిందన్నారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో 6 గ్యారెంటీల అమలు కోసం సీపీఐ(ఎం) ఎర్రజెండా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనిఎడల పోరాటాల ద్వారా ప్రజలను సమీకరించి ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పోత్కానూరి ఉపేందర్, కన్నిబోయిన బాలరాజు, గుండెల్లి రాజు, బోడ రాములు, సాంబరాజు దుర్గ ప్రసాద్, బండి రాజుల శ్రీరాములు, తాంద్ర ఆనందం, భూక్యా నర్సింహ, పోత్కనూరి కనకచారీ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు చరిత్రను వెలికితీయడం అభినందనీయం



ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ రమణారెడ్డి

పాలడుగు రత్నాకర్‌రావు దంపతులకు సన్మానం..

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రాచీన కాలం నాటి గూడూరు చరిత్రను పుస్తక రూపంలో వెలికి తీసి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణారెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పాలడుగు రత్నాకర్ రావు గూడూరు చరిత్రను పుస్తక రూపంలో ప్రచురించడంతో శ్రీ పోతన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో గల చౌడవరపు విశ్వనాథం స్మారక గ్రంథాలయంలో చరిత్రకారులు లింగంపల్లి రామచంద్రారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, రామోజు హరగోపాల్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డిలతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించి పాలడుగు రత్నాకర్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రమణ రెడ్డితో కలిసి చరిత్రకారులు రామచంద్ర, రత్నాకర్ రెడ్డి, హరగోపాల్‌లు మాట్లాడుతూ రత్నాకర్‌రావు రెవెన్యూ శాఖలో పనిచేసి రైతులకు సేవలందించారని తెలిపారు. పదవీ విరమణ పొందిన అనంతరం గూడూరు చరిత్రను పుస్తక రూపంలో ప్రచురించాలనే ధృఢ సంకల్పంతో ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. ప్రాచీన చరిత్రను మొదలుకొని నేటి చరిత్ర, చరిత్ర ఆధారాలు, ఛాయాచిత్రాలు సమగ్రంగా పుస్తక రూపంలో ప్రచురించడం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. గూడూరుకు ప్రత్యేక చరిత్ర ఉందని, ఆచరిత్రను భావితరాలకు పుస్తక రూపంలో అందించాలనే లక్ష్యంతో రత్నాకర్‌రావు కృషి చేయడం మరువలేనిదన్నారు. గూడూరు గ్రామాన్ని సందర్శించిన చరిత్రకారులు గతంలో అనేక విషయాలను వెలికి తీశారని తెలిపారు. గూడూరు గ్రామంలో విద్యావేత్తలు, మేధావులు ఎంతోమంది ఉన్నారని, వారి స్ఫూర్తితో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కవులు, రచయితలు శంకరమంచి శ్యాంప్రసాద్, పరంకుశం, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

నూతన వధూవరులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆదివారం మడికొండలో గల సత్యసాయి కన్వెన్షన్ హాల్ కళ్యాణ మండపంలో ఆశీర్వదించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు-శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె దుర్గాభవాని-దిలీప్ కుమార్ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, శాతాపురం మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్, కుమార్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి: ఏసీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీం శర్మ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ స్టేషన్ ఘనపూర్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రతి రెండు సెకన్లకు ఎవరికో ఒకరికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటుందని, అది సకాలంలో అందకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. అమర జవాన్లను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏసీపీ తెలిపారు. శిబిరంలో పోలీసులతోపాటు స్థానిక యువకులు 102మంది పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో సీఐలు జి.వేణు, ఎడవెళ్ళి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు వినయ్ కుమార్, నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

రక్త దానంలో నేలపోగుల యువకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్ ఘనపూర్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి , లింగాలఘనపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్, నేలపోగుల మాజీ ఎంపీటీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, దళిత రత్న డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో నేలపోగుల గ్రామం నుండి శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో తేరాల శ్రీకాంత్, ఆకుల సాయిప్రసాద్, మైల రాజు, గుగ్గిళ్ల మనోజ్, వడ్లకొండ అఖిల్, పన్నీరు అరుణ్, కాలి రాకేష్ రక్తదానం చేసిన యువకులను అభినందించారు.

ఒకే కుటుంబంలో ఇద్దరు మహిళలు మృతి

కళ్లెంలో విషాదఛాయలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

వదినా గుండెపోటు గురై, చిన్నం మంగమ్మ మృతి చెందిదని వార్త విని ఆడపడుచు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని కళ్లెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కళ్లెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు ,లింగాల మండల కురుమ సంఘం మాజీ అధ్యక్షులు బండ చంద్రమౌళి తల్లి బండ అయ్యమ్మ స్వర్గస్తులయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులుగా మొగుళ్ల రాజిరెడ్డి నియామకం

నవతెలంగాణ-బచ్చన్నపేట



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డిని ఐఎన్‌టయూసీ రాష్ట్ర ఉపా ధ్యక్షులుగా నియమిస్తూ ఆలిండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు సం జీవరెడ్డి ఆదివారం నియామ కపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా రాజిరెడ్డి ఇప్పటికే హైదరాబాద్ జలమండలి, కామ్గార్ యూనియన్ అధ్యక్షులుగా ఉన్నారు. ఈసందర్భంగా రాజిరెడ్డి ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని సంజీవ రెడ్డి సూచించారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తనకు ఉపాధ్యక్షులుగా అవకాశం ఇచ్చినందుకు సంజీవ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఐఎన్‌టీయూసీ పటిష్టతకు కృషి కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తానన్నారు.

సుప్రజ హాస్పటల్ సేవలు అభినందనీయం

బూడిద గోపి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-దేవరుప్పుల



తెలంగాణ రాష్ట్రంలో తాటి ప్రమాదాలకు గురైన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నాగోల్ సుప్రజ హాస్పిటల్ ఎండీ సిగ విజయ్ కుమార్‌గౌడ్ సేవలు అభినందనీయమని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఉడుగు సత్యనారాయణ గౌడ్ గత నాలుగు రోజుల క్రితం కల్లు గీత వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి వెన్నుముకకు తీవ్రమైన గాయాలు, ఛాతిలో గాయాలు కావడంతో కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ సుప్రజ హాస్పటల్ నాగోల్‌లో చేర్పించడం జరిగింది. ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి సుప్రజ హాస్పిటల్ ఎండి సిగ విజయకుమార్ గౌడ్ తో కలిసి సత్యనారాయణను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణకు రూ.ఆరు లక్షల విలువచేసే వెన్నుముక ఆపరేషన్ వైద్యాన్ని సుప్రజ హాస్పటల్ యాజమాన్యం ఉచితంగా నిర్వహించారని తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో సిగ విజయ్‌కుమార్‌గౌడ్ ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు 60 మంది గీత కార్మికులు తాటి చెట్లపై నుండి పడి గాయాలతో ఇబ్బంది పడుతున్న గీతా కార్మికులకు శస్త్ర చికిత్సలు, రూ.రెండు కోట్ల విలువ వైద్యం అందించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యం అంకితభావంతో చేస్తున్న సేవ గుణాన్ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి అభినందించారు.

మరిపెడకు తలమానికం ఆర్ఎస్ఆర్ సన్‌రైజ్ సిటీ

చైర్మన్ జీవీఆర్ సీఈవో టీఎస్ జగన్
600 మందితో ఏజెంట్లకు శిక్షణ
బ్రోచర్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మరిపెడ



రానున్న పది సంవత్సరాల కాలంలో మరిపెడకు తలమానికంగా ఆర్ఎస్సార్ సన్‌రైజ్ సిటీ అభివృద్ధి జరుగుతుందని జీవి ఇంఫ్రా ప్రాజెక్ట్ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు, సెవెన్ విన్‌ఫ్రా సీఈఓ టీఎస్ జగన్‌లు అన్నారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ఎస్ఆర్ సన్‌రైజ్ సిటీ వెంచర్ మార్కెటింగ్ పార్ట్‌నర్స్ అండ్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కంపెనీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో డీటీసీపీ ఆమోదించిన 62 ఎకరాల గెట్టేడ్ కమ్యూనిటీతో మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలో వెంచర్ డెవలప్‌మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. 62 ఎకరాల మేఘ గేటెడ్ కమ్యూనిటీ, 24/7 నిరంతరం నీరు, ఓవర్ హెడ్ ట్యాంక్, అమోనియా ప్లాంటేషన్, 100 శాతం వాస్తు క్లియర్ టైటిల్ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌తో 24/7 సెక్యూరిటీ గార్డ్ తో, 60, 40, 30 సీసీ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. గ్రౌండ్ ఎంట్రెన్స్ అండ్ కాంపౌండ్ వాల్ నిర్మించినట్లు తెలిపారు. అంతేగాక ఖమ్మం-వరంగల్ నేషనల్ హైవే దగ్గరలో జాతీయ రహదారికి అర కిలోమీటర్లు దూరంలో ఆర్ఎస్ఆర్ సన్‌రైజ్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్, ఖమ్మం, తొర్రూరు, సూర్యాపేట, వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లే రహదారులకు పక్కన ఈవెంచర్ ఉండటం శుభసూచకమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ సన్‌రైస్ సిటీ డెవలపర్ కుంచారపు రవి, బండి కోటేశ్వరరావు, పెనుగొండ నాగేందర్, బీసు యాకన్న, సైడ్ ఇంజనీర్ ఇ.నరసింహారావు, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలతోనే వ్యాపార అభివృద్ధి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు
పరమేశ్వర ఫుట్ వేర్ ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ



వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆధివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా గల ఎంపీడీవో కాంప్లెక్స్‌లో జిల్లా అధ్యక్షులు ప్రొప్రెటర్ రమేష్ పవర్ నూతనంగా ఏర్పాటు చేసిన పరమేశ్వర ఫుట్ వేర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా నవీన్‌రావు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాభివద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీరా హరినాయక్, జరుపుల కాలు నాయక్, కేలోతు హరి నాయక్, బాలాజీ, ప్రసాద్, కిషన్, వెంకట్, బాబురావు, పద్మ, లక్ష్మి కల్యాణి, హనీష్, హిమాన్షు, హర్షిణి, బొల్లం నర్సయ్య, గంధసిరి కృష్ణ, పాండు,రేఖ వెంకటేశ్వర్లు, మంగ్యా, నాగన్న, సంతోష్, వీరబాబు, లాలు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న డీఏలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు వెంటనే చెల్లించాలి అని టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షుడు గణపురం భిక్షపతి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంకర బోడ్ మహబూబాబాద్‌లో జరిగిన అత్యవసర సబ్ కమిటీ సమావేశంలో టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండలశాఖ అధ్యక్షులు ఘణపురం భిక్షపతి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మా ప్రభుత్వం ఏర్పడగానే తక్షణమే పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తీరుస్తామని ప్రకటించి, తీరా ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా, డీఏ లు ప్రకటించలేదని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశల మీద నీళ్ల చల్లిందని, దీన్ని టీపీటీఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న అన్ని డీఏలు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ చిందం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బానోతు రవీందర్ అక్కినపల్లి బాబురావు, సిరికొండ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ఆదివాసీ యువకుడిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-గార్ల:

ఇటీవల మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన గుమ్మడి మహేష్‌ను అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే కఠిన శిక్ష వేయాలని ఐకాస రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ దొర, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిముక్తి రాజు లు డిమాండ్ చేశారు. సీతంపేట గ్రామంలో ఇటీవల హత్యకు గురైన మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ హత్యపై చాలా అనుమానాలు ఉన్నాయని, ఇంక మిగిలిన దోషులను కూడా పూర్తి స్థాయిలో విచారణ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు గుమ్మడి రామ్ కుమార్, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా నంబూరి మధు ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం:



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా నంబూరి మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) 9వ మండల మహాసభ మండల కేంద్రంలోని బొందలపాటి ప్రసాద్‌రావునగర్, సీతారామ్ ఏచూరి ప్రాంగణంలో జరిగిందన్నారు. ఈమహాసభలో కార్యదర్శితో పాటు మరో పది మంది మండల కమిటీ సభ్యులుగా ఆనందరావు, వెంకన్న, చంటి, అంగింకుల నాగేశ్వరావు, ఎస్కే.యాకూబ్, కడారి విజయ, తిరుపతిరావు, ఎస్.మోహన్, పురుషోత్తంలను మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుందని తెలియజేశారు. ఈమహాసభల్లో పార్టీ గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ స్థానిక సమస్యలైన బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి, టీఎస్ గుప్తా ప్రాజెక్ట్ అభివృద్ధి, ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై ఆందోళన నిర్వహించాలని తీర్మానించినట్లు చెప్పారు. అదే విధంగా మండలంలో పార్టీ విస్తృతపరచడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డిని ఆదివారం మండలంలోని ఉమ్మడి వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ సునీత రాజేందర్ ఆధ్వర్యంలో 60 మంది కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పరామర్శించారు. అనంతరం వచ్చే నెల 6 నుండి 8 వరకు వెలికట్ట గ్రామంలో నిర్వహించే శ్రీ గణపతి, సుబ్రమణ్య, నవగ్రహ, నాగరాజ, శిలాధ్వజ స్తంభ సహిత శివాంజనేయస్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు ప్రశంసనీయం..



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వాసవీ క్లబ్ సేవలు ప్రశంసనీయమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఇరుకుల్ల రామకృష్ణ తో కలిసి ఆదివారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ కాన్ఫరెన్స్ గౌరీ శంకర వైభవం ప్రాంతీయ సదస్సు ప్రొద్దుటూరి సేవా పురస్కారాలు రామఉపేందర్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీఎస్ గోల్డెన్ స్టార్ కేసీజీఎఫ్ పొద్దుటూరి గౌరీ శంకర్ సభ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ వ్యాప్తంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులు కమ్యూనిటీగా ఏర్పడి పేద ప్రజలకు చేస్తున్న సేవలకు ఎంతో రుణపడి ఉండాలన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పుస్తకాలు, బల్లలు, నోట్ పుస్తకాలు. అనాధ మహిళలు, వృద్ధులకు నిత్యవసర సరుకులు బియ్యం, పంపిణీ, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్, డిగ్రీ యూనివర్సిటీ స్థాయిలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థికసాయం, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కుట్టుమిషన్లు పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ, చేతి కర్రలు, రీజియన్ పరిధిలో సేవ చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని సూచించారు. సభకు హాజరైన ముఖ్య అతిథులను శాలువా మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ గార్లపాటి సంతోష్ కుమార్, డిస్టిక్ వైస్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్, ప్రోగ్రాం దోమకుంట్ల జ్ఞానేశ్వర్, ఐపీసీ రామాఉపేందర్, తోట వైద్యనాథ్, గార్లపాటి వెంకటేశ్వర్లు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, రామరామ్మూర్తి మంచినీళ్ళ నవీన్‌కుమార్, గట్టు వెంకటేశ్వర్లు, పుల్లూరు శ్రీధర్, శ్రీధర్ మహేష్, చిలిరాల రవి, ప్రతాపనం వెంకటేశ్వర్లు, మాడుగుల రామ్మూర్తి, కిరణ్ కుమార్, రేగురు వెంకన్న, వజినపెళ్లి అనిల్‌కుమార్, చిదిరాళ్ల చంద్రయ్య, బీజాల అనిల్ కుమార్, మచ్చ సురేష్, సోమయ్య, కొమరవెల్లి లింగమూర్తి, దారం గాయత్రి, దాస సాయి తేజ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించాలి

ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా రిజర్వేషన్లు కల్పించారని, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ ఆశయసాధనకొరకు ప్రతి ఒక్కరూ అంకితం భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు గంగావత్ రాంసింగ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల.రామారావు, మాజీ జడ్పీటీసి జాటోతు ఝాన్సీలక్ష్మీ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, జె.రమేష్, ఎస్ ప్రవీణ్ కుమార్, చిలక బాబు, రూపాబాయి, ఎం.సైదయ్య, బి.రవి, బి.నాగేశ్వరావు, జి.కిషన్, బి.సురేష్, బి.శారద, బి.హతీరాం, బి.రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న బంజారలో సిమెంట్ బెంచీలు ప్రారంభం

మండలంలోని చిన్న బంజార గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు బానోతు మోతీలాల్ వితరణగా అందించిన 36 సిమెంట్ బెంచ్ లను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కనకయ్యకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి

గత మూడు సంత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన పెండింగ్‌లో ఉన్న రూ.8200 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్న భోజనం అమలు చేయాలనే డిమాండ్లతో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు పీడీఎస్‌యూ అధ్వర్యంలో మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు.

తేజావత్ హరిసింగ్ జ్ఞాపకార్థంగా 16 బెంచీలు వితరణ

మండలంలోని చిన్న బంజార గ్రామంలో తేజావత్ హరిసింగ్ జ్ఞాపకార్థంగా కాంగ్రెస్ మహిళ నాయకురాలు తేజావత్ శారదా సహకారంతో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు శనివారం రాత్రి సిమెంట్ బెంచ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు సౌకర్యంగా కూర్చొవడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మోహన్, లక్ష్మణ్, చిన్నోడు, ధర్మ, తోప తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం..

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండా పోరాటాల ద్వారానే అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 4వ వార్డు గాంధీపురం రెండవ శాఖా మహాసభలు గుండమల్ల స్వామిదాస్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఈర్రి వెంకటయ్య సీపీఐ(ఎం) సీనియర్ సభ్యులు జెండా ఆవిష్కరించారు. ఈమహా సభకు ముఖ్య అతిథిగా సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయడంలో విఫలమవుతుందన్నారు. హామీలు అమలు చేసే వరకు సీపీఐ(ఎం) పార్టీ పోరాడుతుందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఏమి లేవన్నట్లుగా కేవలం హైదరాబాద్ చుట్టూ మూసి హైడ్రా పేరుతో ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఇది ప్రజలను పక్కదారి పట్టించడమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు సంవత్సరంలోపే విశ్వాసం పోయిందన్నారు. పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సీసీ రోడ్లు, విద్యుత్తు మీటర్లు, ఇండ్ల పట్టాలు, ఇంటి నెంబర్లు, డ్రైనేజీ సమస్య వల్ల ప్రజలకు విషవ్యాధులు వచ్చి మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని



హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిఎడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ శాఖ కార్యదర్శి గుండమల్ల ఉప్పలయ్య, గుండమల్ల నరసయ్య, కాగితపు నరసయ్య, బండారి లింగయ్యలు పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా తీగల ఉప్పలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలి

మూడు వాయిదాల డీఏలు ప్రకటించాలి
పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి
టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఐదు వాయిదాల కరువు భత్యం(డీఏ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం, జీవో 317 సమస్యలపై దాటవేత వైఖరి పట్ల రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా తీవ్రంగా నిరసిస్తున్నారని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం టిఎస్ యూటీఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డీఏలు విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరిస్తామని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఓపిక పట్టామన్నారు. సగం మందికైనా నెల 1వ తేదీన వేతనాలు ఇస్తున్నందుకు సంతోషించామన్నారు. జీవో 317 సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినందున సమస్యలన్ని సానుకూలంగా పరిష్కరిస్తారని ఆశించినవారికి కమిటీ సిఫార్సులు తీవ్ర నిరాశను కలిగించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున:సమీక్షించుకోవాలని, ఇతర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సమస్యలన్నింటిని కాలయాపన లేకుండా పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే.యాకూబ్, జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింహారావు, మండలాల బాధ్యులు ఎం.ప్రవీణ్ కుమార్, కె.శంకర్, ఎస్.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎఆర్ టీం విజేత

ఎస్పీ చేతులమీదుగా ట్రోఫీ ప్రధానం

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రెండు రోజులు మహబూబాబాద్ శనిగపురం వద్ద మైదానంలో పోలీస్ శాఖ పరమైన క్రికెట్ టోర్నమెంట్ లో సాయుధ బలగాల టీం విజేతగా నిలిచినట్లు ఎస్పీ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తెలిపారు. మొదటి రోజు తొర్రుర్ సబ్ డివిజన్ పోలీస్ టీం,పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ టీం మధ్యలో కొనసాగిన అటలో ఎఆర్ టీం విజయం సాధించింది. రెండవ రోజు మహబూబాబాద్ సబ్ డివిజన్ అల్ వింగ్స్ టీం తలపడగా అల్ వింగ్స్ టీం విజయం సాధించి ఫైనల్ మ్యాచ్ ఏఆర్ టీంతో తలపడింది.విజేతలు గా నిలిచినా వారికీ ఎస్పీ చేతులమీదుగా ట్రోఫీని అందించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమలో భాగంగా వారిని స్మరించుకుంటూ పోలీస్ శాఖ పరంగా క్రికెట్



పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు ఇన్నారపు కనకయ్య మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఇన్నారపు కనకయ్య మృతి చెందారని పట్టణ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న తెలిపారు. పట్టణంలోని మంగళికాలనీ లో కనకయ్య మృతికి సంతాపంగా మహబూబాబాద్‌లో ఉన్న సెలూన్ షాప్‌లు బంద్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి సేవా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మరి కుంట్ల నాగన్న, జంపాల దర్గయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జంపాల గోపి, తోట కృష్ణ మండల మండల అధ్యక్ష కార్యదర్శులు నిదిగొండ మధు, అన్నంగి రంగన్న స్వామి, చిత్తలూరి శ్రీనివాస్, ప్రశాంత్, ఉపేందర్, సురేష్, రమేష్, వీరన్న, రాజు, సాయిరాంలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సన్మానించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ-గూడూరు



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను హైదరాబాద్‌లో సన్మానించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్, ఫౌండేషన్ సభ్యులు ఆదివారం సన్మానించారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులతో పాటు విద్యలో వెనకబడిన వారికి ఆపదలో ఉన్న వారికి ఈఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందని ఈబెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్‌లో మల్లన్న భాగస్వామ్యమై మీవంతు కృషి చేయాలని కోరారు. అందుకు మల్లన్న సానుకూలంగా స్పందించి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో పోతుగంటి కిషన్‌గౌడ్,అబ్దుల్లా, రాచర్ల శ్రీనివాస్, జన్ను రాజమౌళి, పంతంగి భాస్కర్, వి.మధు, బోనాల రమేష్, గరిపెల్లి శ్రీనివాస్, అజీజ్, మారం స్వరూప, కరుణాకర్‌లు పాల్గొన్నారు.

ఏజెన్సీ చట్టంలో సవరణలు చేయాలి

ధర్మ యుద్ధ సభలో పలువురి అభిప్రాయాలు

నవతెలంగాణ-గూడూరు



గూడూరు ఏజెన్సీలో చట్టాలలో పలు సవరణలు చేయాలని. గిరిజనేతరుల ఆస్తులకు పరిరక్షణ కల్పించాలని. గూడూరు డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని నాన్ ట్రైబల్ కో-కన్వీనర్ కత్తి స్వామి. పలువురు ముఖ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు ఆదివారం గూడూరు మండల కేంద్రంలోని గిరిజనేతరుల ధర్మ యుద్ధం గూడూరు గ్రామ ప్రజల ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈసందర్భంగా గూడూరులోని గిరిజనేతరులంతా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. గూడూరు ఏజెన్సీలో కొందరు ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని గిరిజన ఇతరులను బ్లాక్ మేయిల్ చేస్తున్నారని ఇకనుండి అలా జరగకుండా గిరిజనేతరులంతా ఐక్యతగా ఉండాలని నిర్ణయించుకున్నారు. గిరిజనులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గిరిజన చట్టాలలో కొంత సవరణ చేసి గిరిజనేతరులకు ఇబ్బందులు కలగకుండా కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు గతంలో గూడూరు ప్రాంతం తాలూకాగా ఉండేదని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో వివిధ కులాల ముఖ్యులు చిట్టి వెంకన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, చిలుకూరి వెంకన్న, మేరెడ్డి సురేందర్, నూకల సురేందర్. ఎండీ.ఖాసిం, నూకల ఉపేందర్, చిట్టే శ్రీనివాస్, ఆరవీరన్న, చీర భిక్షపతి, నరేష్‌రెడ్డి అయినవోలు బాలచందర్, అధిక సంఖ్యలో గిరిజన ఇతరులు పాల్గొన్నారు.


విద్యుత్ మోటార్లకు కెపాసిటర్‌లు అమర్చుకోవాలి

నవతెలంగాణ-గార్ల:

రైతులు విద్యుత్ మోటర్లకు కెపాసిటర్‌లు అమర్చుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని మహబూబాబాద్ డీఈ పెరుమాళ్ల విజయ్ కుమార్ కోరారు. మండలం లోని మర్రిగూడెం గ్రామంలో ఆదివారం విద్యుత్ శాఖ అధ్వర్యంలో పొలం బాటను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్‌లకు ఎర్తింగ్ తప్పనిసరిగా చేయాలని, ఇండ్లలో ఎర్త్ కనెక్షన్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని,పంకుల షెడ్‌కు సర్వీసు వైర్లు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆటోమెటిక్ స్టాటర్ల వినియోగంతో ట్రాన్స్ ఫార్మర్‌లపై విద్యుత్ లోడ్ అధికంగా పడే ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోయే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ సమస్యలు వస్తే సొంతంగా మరమ్మత్తులు చేయవద్దని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం రూ.938 లకే నూతన విద్యుత్ కనెక్షన్ సౌకర్యం మంజూరు చేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎఈ మహేందర్ బాబు, విద్యుత్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

టపాసులు విక్రయించే వ్యాపారస్తులు అనుమతులు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల:




రానున్న దీపావళి పండుగ ను పురస్కరించుకొని టపాసులు విక్రయాలు చేపట్టనున్న వ్యాపారస్తులు షాపులకు అనుమతి తీసుకోవాలని గార్ల-బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రవికుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులు గ్రామ పంచాయతీ అధికారుల నుండి షాపు ఏర్పాటు చేస్తున భూమి యజమాని నుండి షాపు ఏర్పాటు కు అనుమతి పత్రాలతో స్థానిక ఎస్సైకు దరఖాస్తు చేసుకుంటే పోలీసు అధికారులు పరిశీలించి అనుమతి ఇచ్చాక, చివరకు ఆర్ డి వో కు అనుమతి తీసుకోని ప్రభుత్వానికి చలానా కట్టాలని తెలిపారు. చలానా కట్టిన వారికి మాత్రమే షాపు ఏర్పాటు అనుమతి ఉంటుందని, అనుమతి లేకుండా షాపు లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశంలో ఎస్సై ఎస్.జీనత్ కుమార్ తదితరులు ఉన్నారు.

గొర్రెల మందపై కుక్కలు దాడి..

ఏడు గొర్రెలు మృతి.. 40 వేలు ఆస్తి నష్టం ..

నవతెలంగాణ- మరిపెడ



గొర్రెల మందపై ఆదివారం సాయంత్రం 4 గంటలకు కుక్కలు దాడి చేయడంతో 7 గొర్రె పిల్లలు మృతి చెందిన ఈఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో జరిగింది. భాదితుడు తెలిపిన వివరాల ప్రకారం వెంకంపాహాడ్ గ్రామానికి చెందిన బుర్ర రవి జీవనోపాధి కోసం గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా గొర్రె పిల్లలను పాకలో ఉంచి గొర్లని మేపడానికి వెళ్ళాడు. తిరిగి వచ్చేలోపు గొర్రెల పాకలో ఉన్న గొర్రె పిల్లల మందపైన 7 కుక్కలు దాడిచేశాయి. దీంతో 7 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధిత రైతు బుర్ర రవి వాపోయాడు. గొర్రెలతో రోజువారీ జీవనం కొనసాగిస్తున్నాం. సుమారు 40 వేలకుపైగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.



గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం గ్రామంలోని గుట్టపై సుమారు 400వందల సంవత్సరాల క్రితం కొలువైన హజ్రత్ మాషుక్ ఏ రబ్బానీ సాహెబ్ దర్గా దగ్గర గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల ఏర్పాట్ల కోసం మసీద్ కమిటీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ దర్గాకు కావాల్సిన రోడ్డు సౌకర్యం, విద్యుత్, నీటి సదుపాయాలు తదితర విషయాలపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోమారం మసీద్ అధ్యక్షులు సర్దార్,ఎస్కే రబ్బాని,మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, లచ్చునాయక్, ఉపాధ్యక్షులు ఎస్కే యాకుబ్‌పాషా, చోటు, షహిద్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

చిన్నారి మోక్షని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగిలి రాంరెడ్డి మనుమరాలు, యువజన కాంగ్రెస్ నాయకులు పింగిలి అశోక్‌రెడ్డి-సరిత దంపతుల కుమార్తె మోక్ష నూతన వస్త్ర కార్యక్రమానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి చెన్నారావుపేట, నెక్కండ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, బక్కి అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసుధన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



రుక్సానాకు డాక్టరేట్

నవతెలంగాణ-ఖానాపురం

కార్పొరేట్ కంపెనీల ద్వారా వాతావరణ కాలుష్యం ప్రబలుతుండడంతో, కాలుష్యాన్ని అరికట్టి పర్యావరణాన్ని రక్షించుకోవాలని ఆకాంక్షతో ధర్మరావుపేట గ్రామానికి చెందిన రూక్సానా "కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్" అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ శంకరయ్య ఆధ్వర్యంలో పరిశోధన నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ అందుకున్నారు. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ మానవాళికి అవసరమని అందుకు అనుగుణంగా పరిశోధన చేసి విజయం సాధించిన రుక్సానాను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.



ఓసిటీలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని ఓసిటీ లోని బీరన్న దేవాలయంలో ఆదివారం శ్రీపరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ, ప్రస్తుత యోగ సాధకులు, ఓసిటీ వాసులు, నర్సంపేట, వరంగల్, హనుమకొండ, తదితర ప్రాంతాల నుండి వచ్చిన యోగా సాధకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన 50యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం హాస్పిటల్‌కు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపరివార్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాజేందర్, తిరుపతి రావు బీరన్న గుడి అధ్యక్షుడు కంచ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఒక డీఏ ప్రకటనతో ఉద్యోగుల్లో అసంతృప్తి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఐదు వాయిదాల కరువు భత్యం (డీఏ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే ప్రభుత్వం విడుదల చేయడం విచారకరమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) చెన్నారావుపేట మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి యాకయ్యలు అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఏలను విడుదల చేస్తామని



మేనిఫెస్టోలో పేర్కొన్నారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ఓపిక పట్టామని తదుపరి మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు.

ఒక డీఏతో ఉద్యోగుల అసంతృప్తి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లింగారావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఒక డీఏ ప్రకటనతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ప్రభుత్వ ం ఈ నిర్ణయం తీసుకోవడం విచారకరమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి లింగారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ ఐదు వాయిదాల కరువు భత్యం(డీఏ) పెండింగ్‌లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయి దాని మాత్రమే విడుదల చేయడం బాధాకరమన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో



బకాయి పడిన మూడు వాయిదాల డీఏను విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక డీఏను విడుదల చేయడం పట్ల ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం డీఏ పట్ల తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన జమాల్‌పురం నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురం స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, స్థానిక నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జామల్‌పురం నుంచి వడ్లకొండ ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి మధ్యలో వాగు ఉందని, దానిపై మినీ బ్రిడ్జి,బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరారు. మహిళా కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బండి సదయ్య, పిడుగు లింగయ్య, భైరబోయిన సదయ్య, మెరుగు నవీన్, గోదారి శ్రీనివాస్, గోదారి సంపత్, కారింగుల కిషన్, సింగం రాజు, గోపరాజు సంపత్, భైరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యకారుల సమావేశం మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఉద్యమకారులు అనేక వ్యయ ప్రయాసలకు ఒత్తిడిలు తట్టుకొని కేసుల పాలై బైండొవర్లు పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొని రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా పని చేశామని తెలిపారు. రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా నిర్లక్ష్యానికి గురి చేసిందన్నారు. దీంతో ఉద్యమకారులు మనోవేదన చెందుతున్నారని ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతీ ప్రతి ఉద్యమకారుడికి 250గజాల ఇంటిస్థలం, రూ.10లక్షల ఆర్థిక సాయం, నెలకు 25000వేల పెన్షన్, ప్రతీ కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డు, బస్ పాస్, రైలు పాస్ కల్పించి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్, పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, మహేశ్వర వేణు, సమ్మెట యాదగిరి, జన్ను నర్సయ్య, మున్నూరు సోము, తిరుపతి, సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్, రాజు నాయక్, గడ్డల బాలరాజు, బొజ్జ ప్రభాకర్, ఐత ప్రవీణ్, వెంకటరమణ, కేదారి, చందులాల్, చెన్నయ్య, గడ్డం అశోక్, చారి, సాయన్న కన్నం కుమార్, గోధుమల మధు, దుబ్బ సాగర్, వన్నాల శ్రీను పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో తెలంగాణ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఉద్యమకారుల



ఫోరం నెక్కొండ మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి కోరారు. నెక్కొండలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో సంపత్ రెడ్డి మాట్లాడారు.ఈ సమావేశంలో పొన్నాల కోమల్ రెడ్డి, దొనికి రవి, చీర చేరాలు, బట్టు దేవయ్య, ముడుసు కొమ్మాలు, రాచకొండ యాదగిరి, పరకాల బిక్షపతి, అల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు డాక్టర్ ఎనగందుల శ్యాంసుందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. సమావేశంలో ఫోరం మండల ఉపాధ్యక్షుడు ఎండి గుంషావాలి, ప్రధాన కార్యదర్శి నాగాండ్ల భాస్కర్, సుధగాని వెంకటేశ్వర్లు, చిన్నాల యాకయ్య, రామ్మోహన్ చారి, నంద్యా నాయక్, లాల్ పాల్గొన్నారు.

అమినాబాద్‌లో వరిపంట క్షేత్ర ప్రదర్శన

అధిక దిగుబడి వరి వంగడం 'జ్యోతి'

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీసెర్చ్ వెరైటీ జ్యోతి వరి రకాన్ని రైతు క్షేత్ర పంట ప్రదర్శన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పలు గ్రామాలైన రామన్నకుంట తండా, పత్తి నాయక్ తండా, శంకరం తండాల నుండి 200 మంది రైతులకు పైగా జ్యోతి వరి వంగడం ప్రదర్శనలో పాల్గొన్నారు. జ్యోతి వరి రకం సాగు చేసిన రైతులు నార్లపురం ఐలయ్య, బండి మల్లయ్యలు మాట్లాడుతూ ప్రస్తుత వాతా వరణానికి తెగుళ్లను, సుడిదోమలు తట్టుకుంటుందని తెలిపారు. గత సంవత్సరం ఎకరానికి 43 బస్తాలు రాగా అదే విత్తనాన్ని ఈ సంవత్సరం కూడా వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గ్రామ సొసైటీ చైర్మన్ మురహరి రవి, అమ్మ రాజేష్,



రుచిత సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రోపరేటర్ బుర్రి యాదగిరి, ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లం వాసు, బీరయ్య రైతులు పాల్గొన్నారు

అనగారిన వర్గాలపై విద్యుత్ శాఖ అధికారుల ఒత్తిడి

గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అయోధ్య నగర్ గ్రామంలోని ఎస్సీ, ఎస్టీల విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ శాఖ అధికారులు పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఒత్తిడికి గురి చేస్తున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... గత ప్రభుత్వంలో కులదవీకరణ పత్రాలు అందిస్తే 100యూనిట్ల లోపు విద్యుత్ వినియోగ చార్జీలు మాఫీ చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలపడంతో, కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం మారి గృహ జ్యోతి పథకం అందుబాటులోకి రావడంతో ఆ పథకం కోసం దరఖాస్తు చేసుకొని విద్యుత్ వినియోగించుకుంటున్నామన్నారు. కానీ గతంలో విద్యుత్ చార్జీల బిల్లులు బకాయి ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని అనగారిన వర్గాలపై విద్యుత్ శాఖ అధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులందరూ వ్యవసాయ కూలీలు కావడంతో ప్రస్తుత సమయంలో బిల్లులు చెల్లించలేమని మొరపెట్టుకున్నా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్



లైన్లను కట్ చేసి విద్యుత్‌ని నిలిపేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవతా దక్పథం లేకుండా కనీసం అనగారిన వర్గాలని కనికరం లేకుండా విద్యుత్ లైన్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకొని విద్యుత్‌ని పునరుద్ధరించాలని అధికారులను కోరుతున్నారు.

పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

- ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత శ్రీనివాస్‌రెడ్డి

- మైలారంలో పాపన్న విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-రాయపర్తి

సర్దార్ సర్వాయి పాపన్న మొదటి బహుజన వీరుడు.. నాటి పాలకుల నిరంకుశపాలనపై యుద్ధం చేసిన యోధుడు.. రాచరికపు దోపిడీని వ్యతిరేకించిన ధీశాలి అని ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో బహుజన వాది సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు శ్రీనివాస్‌రెడ్డి రూ.3లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ జాతి ముద్దుబిడ్డ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, గౌడ జాతి ఔన్నత్యానికి చేసిన కృషిని గుర్తు చేసుకొని ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని హితబోధ చేశారు. రాయపర్తి మండలవ్యాప్తంగా ప్రజానీకానికి సాధ్యమైనంత వరకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని వ్యాఖ్యానించారు.



ఈ కార్యక్రమంలో లేతకుల రంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాసరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కోల కొమురయ్య, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, తెతాకుల యాదవరెడ్డి, బైరి యాకన్న, కోలా అనిల్,కోల సంపత్, బైరి రమేష్, జనగాం శీను, యాకయ్య, బిక్షపతి, కోల నాగరాజు పాల్గొన్నారు.



పరపతి సంఘాలతో ఆర్థికాభివృద్ధి

- మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు భాస్కర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పరపతి సంఘాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఏనుమాముల మున్నూరుకాపు కుల సేవా సంఘం అధ్యక్షుడు గండ్రాతి భాస్కర్ అన్నారు. ఆదివారం 14వ డివిజన్ సుందరయ్య నగర్‌లో సంఘం 16వ వార్షికోత్సవ మహాసభను గండ్రాతి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘంలోని 323 మంది సభ్యులకు ఒక్కొక్కరికి పావు తులం బంగారం పంపిణీ చేశారు. అనంతరం ఏనుమాముల మున్నూరు కాపు కుల సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గండ్రతి భాస్కర్, గండ్రాతి నవీన్, కోశాధికారిగా యనమందల క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా కోమండ్ల రాజు, నీలం శ్రీను సహాయ కార్యదర్శిగా నిడిగొండ శ్యామ్ కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, రవి, రామ చందర్, వీరభద్రయ్య, చంద్రశేఖర్, రాజు, స్వామి, సంతోష్ లను ఎన్నుకున్నారు.



రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఆర్‌డీఎఫ్ విద్యార్థులు

నవతెలంగాణ-పర్వతగిరి

స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన ఆర్చరీ పోటీలలో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ నుండి ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 8మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ జనార్దన్, ఆర్చరీ కోచ్ రేణు మండల్ ఆదివారం తెలిపారు. ఇండియన్ రౌండ్ విభాగంలో ఏ.ప్రసన్న, బి. అశ్విత్, సిహెచ్. చరణ్, పి.వినయ్, త్రియాని, రికర్విభాగంలో బి.శ్రీకాంత్, సందీప్,అరవింద్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వారిని అభినందించారు.



ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ఆదివారం ఎర్రమ్మ దేవతకు ఘనంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వై జంక్షన్ సమీపానగల ఎర్రమ్మ దేవతకు ప్రతి సంవత్సరం పూజలు నిర్వహించి ఏటా పోతులను బలివ్వడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అదే తరహాలో ఈ సంవత్సరం కూడా ఆలయ కమిటీ చైర్మన్ వంగూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సూర్యనారాయణ శర్మ ఎర్రమ్మ తల్లికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ గుడి వద్దకు చేరుకొని ఆ తల్లికి మొక్కులు సమర్పించారు. కమిటీ సభ్యులు ఆయనను గౌరవప్రదంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వలస శ్రీనివాస్, గుర్రపు రంగయ్య ఊకే నరసయ్య, నల్ల బోయిన కోటయ్య చిప్ప అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాలమహానాడు ఆవిర్భవ వేడుకలు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలోని ఆదర్శకాలనీలో మాల మహానాడు 18వ ఆవిర్భవ వేడుకలను ఆదివారం మాల మహానాడు నాయకులు ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్ ఆవిష్కరించారు. మాల మహానాడు వ్యవస్థాపకుడు దివంగత కాలేశ్వరం ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాళ్ల రామకృష్ణ, గంపల నర్సయ్య, కిరణ్, చందు, మాదరి మధు, చంద్రబాబు, సమ్మయ్య, రామకృష్ణ, రాంబాబు, నారా ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మోడెం రమేష్, రాజు తల్లి లసుమమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాల్లె రాజు, అత్తి కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, వల్లందాస్ రంగయ్య, పంతంగి ఉప్పలయ్య, నరకుడు రవీందర్, మేకల రమేష్, వల్లందాస్ చిన్న రంగయ్య, నరుకుడు యాకయ్య, రంగు సమ్మయ్య వల్లందాస్ రవి, వల్లందాస్ రామచందర్, వల్లందాస్ ఏలియా తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం, ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లందాస్ రంగయ్య పెద్ద నరసయ్య, రవీందర్, చిన్న రంగయ్య, సమ్మయ్య, జుట్టుకొండ దేవేందర్, కన్నె రవి, మేకల రాజకుమార్, నరుకుడు సాలయ్య, మంద కొమురయ్య జుట్టుకొండ నాగయ్య, రాజయ్య, జి సదయ్య, రాజు, రమేష్ పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం

బైక్‌పై నుంచి పడి ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నబోయినపల్లి-తాడ్వాయి రోడ్డ మధ్యలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఎస్సై తాజొద్దీన్ కథనం ప్రకారం... భూపాలపల్లి జిల్లా మంథిని మండలం పోతారం గ్రామానికి చెందిన గిరిగుల బీమక్క (70) ద్విచక్రవాహనంపై నుంచి పడి మృతి చెందింది. బీమక్క మనువడు ప్రవీణ్‌తో బైక్‌పై తన గ్రామం అయిన పోతారం నుంచి ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి ఓ శుభకార్యం కోసం బైక్‌పై వస్తుండగా చిన్నబోయినపల్లి వద్ద రోడ్డుపై ఏర్పడిన గోతిలో బైక్ అదుపుతప్పి కిందపడిపోయారు. దీంతో బీమక్క తల రోడ్డుకు బలంగా తగిలి అపస్మారకస్థితికి చేరుకుంది. ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించి పరీక్షించగా అప్పటికే మృతి చెందిందని ఆస్పత్రి వైద్యులు తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యత తక్షణ కర్తవ్యం

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలో కాషాయీకరణ ప్రైవేటీకరణ బ్రాహ్మణీయ ఫాసిస్టు పాలన కొనసాగుతున్న క్రమంలో నేడు విప్లవ విద్యార్థి సంఘాలు ఐక్యత కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పిడిఎస్ యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు బూర్గుల ప్రదీప్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం ఖిలా వరంగల్ పడమర కోటలోని ముదిరాజ్ భవన్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బూర్గుల ప్రదీప్ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రదీప్‌తో పాటు నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, గురువారెడ్డి, డాక్టర్ సంపత్, అమర్, అంబేద్కర్, పర్వతాలు, సంధ్య మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారుడు నాగన్న, నాయకులు సదానందం, కోటేశ్వరరావు, జీవన్, రవి, విజయ్‌పాల్, బిక్షపతి, బాలరాజు, నరసింహరావు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, హరిబాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం | అక్టోబర్ 28, 2024 | www.navatelangana.com

తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడిగా కట్కూరి నరేందర్



నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా కట్కూరి నరేందర్ నియామకం చేసినట్లు ఆ సంఘం నాయకులు ఒక ప్రకటన తెలిపారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు గా చిట్యాల మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు కట్కూరి నరేందర్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ప్రకటించినట్లు నరేందర్ తెలిపారు ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని, జిల్లా వ్యాప్తంగా తెలంగాణ చేనేత ఐక్య వేదికను విస్తరించి పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. అనంతరం కట్కూరి నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల హక్కుల సాధన కొరకు నిరంతరం క షి చేస్తానని పద్మశాలి సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయడానికి తన వంతు క షి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర నాయకులు తనకు కేటాయించిన నా పదవికి న్యాయం చేస్తానని అన్నారు. పదవిని అందించిన రాపోలు వీర మోహన్‌కి, భీమనాథ సత్యనారాయణకి, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



సన్నాలకు తెగుళ్లు..!

పురుగు ఉధ తితో దెబ్బతింటున్న వరి

మందుల పిచికారీతో కుదేలవుతున్న రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈసారి సన్నరకం వరి పంటలకు తెగుళ్లు ఆశిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దొడ్డురకం వరితో పోల్చితే సన్నరకం వరికి తెగుళ్ల, పురుగు ఉధృతి అధికంగా ఉంది. దీంతో పంట దిగుబడిపై ప్రభావం పడుతుందని వాపోతున్నారు. చేతికి అందిన పంటను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. తెగుళ్ల, పురుగును నివారించేందుకు క్రిమి సంహారక మందుల పిచికారీ చేస్తున్నారు. దీంతో పెట్టుబడి వ్యయం పెరగడంతో పాటు విపరీతమైన పురుగు మందుల పిచికారీతో పర్యావరణం సైతం దెబ్బతింటోంది.

మండలంలో అధిక శాతం రైతులు వరి, పత్తి సాగుకే మొగ్గు చూపుతున్నారు. బోరు మోటార్ల,మానేరు, వాగులు సమీప ప్రాంతాల రైతులు, చెరువులు కుంటల కింద ఈసారి రైతులు సుమారు 10,782 వేల ఎకరాల్లో వరిసాగు చేపట్టగా.. 95 శాతం మంది రైతులు సన్న రకాలనే సాగు చేశారు. బోరుమోటార్ల కింద ముందస్తుగా సాగు చేసిన పంటలు కోత దశకు చేరు కోగా.. అధిక శాతం పంటలన్నీ పొట్ట, వరి గొలకు దశలో ఉన్నాయి. ఈ సమయంలోనే వరికి తెగుళ్లు, పురుగు ఉధ తి పెరిగింది. మొగి పురుగులు, రెక్కల పురుగు ఉధ తి ఉండడంతో పంటలు దెబ్బతింటున్నాయి. దీనికి తోడు అగ్గితెగుళ్ల,కాటుక తెగుళ్లతో పాటు ఇతర తెగుళ్ల సోకి పంటలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి.

పెరుగుతున్న పెట్టుబడి...

ప్రస్తుతం వరి సాగులో పెట్టుబడులు ఎక్కువ లాభాలు తక్కువ అన్నట్లుగా మారింది. పెరిగిన కూలీల రేట్లు, ఎరువుల ధరలకు తోడు తెగుళ్ల నివారణకు క్రిమి సంహారక మందుల పిచికారీతో పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేందుకు కూలీలు రోజుకు రూ.800 వరకు తీసుకుంటున్నారు. గతంలో వరికి రెండుసార్లు మాత్రమే పురుగు మందును పిచికారీ చేసేవాళ్లు. కానీ ప్రస్తుతం నాలుగైదు సార్లు పిచికారీ చేసినా.. తెగుళ్ల ఉధ తి తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు.

పురుగు ఉధృతి ఉంది : వ్యవసాయ అధికారులు

మండలంలో సాగు అవుతున్న వరిలో జైశ్రీరాం వంటి సన్నరకం వరిలో పురుగు ఉధృతి ఉంది. ప్రస్తుతం పొట్ట దశ నుంచి వరి గొలుసు బయటకు వచ్చే దశకు చేరుకు న్నాయి. ఈ సమయంలో పురుగు ఉధ తి ఉంటుంది. స కాలంలో మందులు పిచికారీ చేయకుంటే దిగుబడిపై ప్రభావం చూపు తోంది. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు మందులు పిచికారీ చేస్తే ఆశించిన స్థాయిలో దిగుబడి సాధించవచ్చు.

టోకెన్ ఉంటేనే ధాన్యం కొనుగోళ్లు

తేమ శాతం 17 వస్తేనే జారీ

ఏఈవోలకే బాధ్యత

కౌలు రైతులైతే పట్టాదారుకు ఓటీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ధాన్యం కొనుగోళ్లలో పక్కాగా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఇటీవల మార్గదర్శకాలు జారీచేయగా తదనుగుణంగా యంత్రాంగం వ్యవహరించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. దొడ్డు, సన్నరకాల ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇక ఏఈవో టోకెన్ ఇస్తేనే కొనుగోలు చేయనున్నారు.నిబంధనల ప్రకారం ధాన్యముంటేనే ఎఫ్ఏసీ జారీ చేయనుండగా కేంద్రాల నిర్వహణకు స్పష్టమైన విధి, విధానాలను వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం తనిఖీలు చేపట్టనుంది. పర్యవేక్షణకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

నిబంధనలు ఇలా...

ముందుగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన సమయంలో నిర్వాహకులు రైతు పేరు, వివరాలు నమోదు చేసుకుంటారు. వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) ధాన్యం తేమ శాతం పరిశీ



లిస్తారు. 17 శాతం తేమ వచ్చిన తరువాత సంబంధిత రైతుకు టోకెన్ అందిస్తారు. దాని ప్రకారం ధాన్యాన్ని బస్తాల్లో ఎప్పుడు నింపుతారు. గోదాంకు ఎప్పుడు తరలిస్తారో చెబుతారు.

అక్రమాలకు ముకుతాడు...

మండల వ్యాప్తంగా 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. దాదాపు 40 వేల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేసి సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా కొనడానికి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. టోకెన్ విధానం లేని రైతు తన వెంట ఆధార్ కార్డు బ్యాంకు పాస్ పుస్తకం నకలును తీసుకురావాలి. కౌలు రైతు అధికారి వద్ద పేరు నమోదు పాసు పుస్తకాలను ఆన్లైన్ పట్టాదారుకు ఓటీపీ వెళ్లినప్పుడు చెబితే ఆన్లైన్లో నమోదు కాంటా పూర్తయిన బ్యాంకు ఖాతాల్లో అవుతుంది. అప్పుడు కేంద్ర నిర్వాహకులు అవకత వకలకు పాల్పడేవారు. నగదు ముట్టజెప్పిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసేవారనే ఆరోపణలు

న్నాయి. ఇక మిల్లర్లు ఆ ధాన్యానికి కోత విధించేవారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇతర గ్రామాల దాన్యాన్ని, దళారుల సరకునూ ఆయా నిర్వాహకులు కొనుగోలు చేసేవారు. దీంతో కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందనే ఆరోపణలు రావడంతో టోకెన్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. సదరు విధానంతో అక్ర మాలకు ఏ లాంటి అస్కారముండదు. కాగా కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోళ్ల చేపట్టేలా ఆదేశాలు జారీచేశామని అధికారులు వివరిం చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.

రైతులు చేయాల్సిందేంటి....

రైతు తన వెంటా ఆధార్ కార్డు,పట్టా పాసు పుస్తకం,బ్యాంక్ పాసుపుస్తకం, నకలును రెండు సెట్లు తీసుకరావాలి.కౌలు రైతు వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పెరు నమోదు చేసుకోవాలి. ఆధార్, పాసుపుస్తకాలను ఆన్లైన్ చేయించుకోవాలి. పట్టాదారుకు ఓటిపి వెళ్లినప్పుడు సదరు నంబర్ ను చెబితే ఆన్లైన్లో నమోదు చేస్తారు.ధాన్యం కాంటా పూర్తి అయిన రెండు రోజుల్లో నగదు బ్యాంకు ఖాతాలో జమవుతుంది.

ఏఈఓల సమస్యలు పరిష్కరించాలి

సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏ ఈ ఓ ల సమస్యలను పరిష్కరించాలని, డిసిఎస్ (డిజిటల్ క్రాప్ సర్వే) పేరుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, గణపురం సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏఈఓల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికే 49 రకాల పనులు చేస్తూ (వ్యవసాయ విస్తరణ అధికారి)లు రైతులకు అందుబాటులో ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం టిసిఎస్ పని చేయాలని ఒత్తిడి చేస్తూ , సాకులతో సుమారు 160 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం మంచిపరిణామం కాదని అన్నారు. ఏఈఓలుగా చాలా మంది మహిళలు ఉన్నారని అన్నారు. వారిపట్ల కూడా సానుకూల దృక్పథం లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15000000 (ఒక కోటి యాభై లక్షల) ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉందన్నారు. కేవలం 2604 మంది ఏఈఓ మాత్రమే ఉన్నారని, ఒక్కో ఏఈఓకు 5నుండి 8000 ఎకరాల చొప్పున పని ఉందని, అయినప్పటికీ పంట వివరాలు నమోదు, రైతు బంధు, రైతు భీమా, పీఎం కిసాన్, ధాన్యం కొనుగోలు సరఫరా, తదితర పనుల్లో చురుగ్గా పనిచేస్తున్నారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం (డిజిటల్ క్రాప్ సర్వే) పేరుతో ఏఈఓలను ఇబ్బందులకు గురిచేస్తుందని, వారి పట్ల కనికరించి సస్పెండ్ చేసిన 160 మందిని విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని, కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలు సరిగా లేవని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాలలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ సహాయకులు, నిరుద్యోగ యువత సహకారంతో, ప్రవేట్ ఏజెన్సీ లతో సర్వే అమలు చేస్తున్నారన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏఈఓలను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురుచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలపై స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టేది ?

నవతెలంగాణ-చిట్యాల

అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అడ్డుకొని చర్యలు తీసుకునే అధికారులు కరువయ్యారు. చిట్యాల మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నవాబుపేట చలివాగు ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం 5 నుండి ఇసుక ట్రాక్టర్ సాయంత్రం 10 వరకు సమయపాలన, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పోలీస్, రెవిన్యూ మైనింగ్, సంబంధించిన శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇసుక బకాసురులు ఇదే అదనుగా భావించి తాము అధికారులకు నెలనెలా రుసుము చెల్లిస్తున్నామని బాహటంగానే చెబుతూ తమ ఇసుక వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న సంఘటనలు మండల వ్యాప్తంగా నెలకొన్నాయి. ఈ ప్రాంతం నుండి సుమారు రోజుకు 30 నుండి 40 ట్రక్కుల ట్రాక్టర్ పేపర్ లోడ్ తో మెయిన్ రోడ్డు నుండి వెళ్తున్నప్పటికీ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంత ఇసుకకు అధిక రేటు ఉంటుందని ఇసుక ట్రాక్టర్ యజమానులు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అధిక రేట్లకు విక్రయిస్తూ ఈ ప్రాంత సహజ సంపదను కొల్ల



గొట్టి అధిక లాభాలు గడిస్తున్నారు.ఇసుక తరలిస్తున్న మానేరు ప్రాంతాన్ని పరిశీలించి ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆదేశించినప్పటికీ ఇసుక బకాసురులు పట్టించుకోవట్లేదనే ఆరోపణలొస్తున్నాయి. నెలలో ఏదో తూతూ మంత్రంగా ఒకటి రెండు ట్రాక్టర్లను సీజ్ చేయడం తప్ప ఇసుకను అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు గృహ అవసరాలకు ఉపయోగించుకోవాల్సిన ఇసుకను ఇసుక బకాసురులు అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల తమ ప్రాంతాల్లోని ఇసుక పూర్తిగా లేకుండా పోతుందని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. తాము ఇండ్లు నిర్మించుకోవాలంటే ఇతర ప్రాంతాల నుంచి కొనుక్కునే పరిస్థితి అతి త్వరలో రానుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుక జోరుగా కొనసాగుతుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.